
3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


సూర్యునిపై యూరప్ తాజా అధ్యయనం..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 07 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 310/ పేజీలు : 8 / వెల : రూ.5/-



# ఏపీలో హైవేలపై 18 ఫ్లైఓవర్ల నిర్మాణం

- గుంటూరు మిర్చియార్డు వద్ద నిర్మిస్తున్న వంతెన జనవరి 6వ తేదీకల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- ఎన్‌హెచ్-16పై నాగులుప్పలపాడు గ్రోత్‌సెంటర్, రాజుపాలెం జంక్షన్‌ల వద్ద తలపెట్టిన వంతెనల నిర్మాణాలకు అనుమతి లేఖలు ఇచ్చాం
- రణస్థలం టౌన్ పోర్షన్‌తో పాటు ఎన్‌హెచ్-44పై కియా వద్ద తలపెట్టిన ఫ్లైఓవర్ల నిర్మాణాలకు బిడ్లు పిలిచాం
- ఎన్‌హెచ్-16లో శ్రీసిటీ జీరో పాయింట్, చిల్లకూరు సెంటర్‌ల వద్ద తలపెట్టిన ఫ్లైఓవర్ల నిర్మాణాలకు బిడ్లు పిలవాల్సి ఉంది
- కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ

2లో

ఏపీలో జాతీయ రహదారులపై రూ.1,046 కోట్ల నిధులతో చేపట్టిన 18 ఫ్లైఓవర్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.

## తప్పు చేస్తే ప్రొటోకాల్స్..

# ఉండవ్..!

### ప్రజాప్రతినిధులైనా అదే నిబంధన

### నేరగాళ్లు భయపడేలా పోలీసింగ్ చేయాలి

- బాధితులతో మాత్రమే ఫ్రెండ్లీగా ఉండాలి..
- ఈ ప్రభుత్వంలో పోలీసులకు స్వేచ్ఛ ఉంటుంది
- హోంగార్డుల రోజువారీ వేతనం రూ.1000కి పెంపు
- ప్రమాదవశాత్తూ చనిపోతే రూ. 5 లక్షల పరిహారం
- సైబర్‌నేరాలు, డ్రగ్స్ కేసులకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు
- పోలీసుశాఖ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



**ఏడో గ్యారంటీగా స్వేచ్ఛ** ...ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారంటీగా రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చే పూచీ మాది. పోలీసు సిబ్బంది ఆనాడు రాజకీయ ఒత్తిడితో విధులు నిర్వర్తించాల్సి వచ్చేది. కానీ గత ఏడాదిగా.. ఎలాంటి ఒత్తిళ్లకు, పైరవీలకు ఆస్కారం లేకుండా సమర్థతను బట్టి బాధ్యతలు అప్పగించాం. ఉన్నతాధికారులు తమ నియామకాలను టీవీల్లో చూసే తెలుసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే 15 వేల మంది పోలీసు సిబ్బందికి నియామక పత్రాలు అందజేశాం. కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఆత్మగౌరవంతో కూడుకున్నది. అందుకే పీజీలు, పీహెచ్‌డీలు చేసినవారు వస్తున్నారు.


ఎస్‌డీఆర్ఎఫ్ లోగోను ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. చిత్రంలో రవిగుప్తా, విజయలక్ష్మి, డా.జితేందర్, దానం నాగేందర్, నాగిరెడ్డి, అంజన్‌కుమార్, వేం నరేందర్‌రెడ్డి, లక్ష్మీకాంతరావు

**హైదరాబాద్:** ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరగాళ్లకు కాదని.. బాధితులతో మాత్రమే ఫ్రెండ్లీగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నేరగాళ్లు భయపడేలా పోలీసింగ్ చేయాలని ఆదేశించారు. కబ్జాకోర్లు, ఖూనీకోర్లకు మర్యాద ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాప్రతినిధులైనా తప్పు చేస్తే ప్రొటోకాల్స్, హోదా వర్తించవని ..2వ పేజీలో




# గ్రూప్-1 రద్దు కుదరదు

### రెండు పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 563 గ్రూప్-1 ఖాళీల భర్తీ కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 19న జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, జూన్ 9న నిర్వహించిన ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం.**

**ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 563 గ్రూప్-1 ఖాళీల భర్తీ కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 19న జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, జూన్ 9న నిర్వహించిన ప్రిలిమ్స్ ప్రశ్న పత్రం 'కీ'లో ఉన్న తప్పులను స్వతంత్ర నిపుణుల బృందం ఖరారు చేసిన తర్వాతే మెయిన్స్ నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ సట్టా శేఖర్, గంగుల దామోదర్‌రెడ్డి, ఇతరులు దాఖలు చేసిన రెండు ఎస్‌ఎల్‌పీలను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ మేరకు జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం శుక్రవారం వీటిపై విచారణ చేసింది. తెలంగాణ హైకోర్టు అక్టోబరు 18న ఇచ్చిన తీర్పుతో ఏకీభవించింది. ఈ సందర్భంగా జస్టిస్ పీఎస్ నరసింహ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో తొలుత పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గురుకృష్ణకుమార్ వాదనలు వినిపిస్తూ... టీజీఎస్‌పీఎస్సీ జూన్ 9న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలోని 41వ ప్రశ్నకు ఇచ్చిన ఆప్షన్లలో తప్పులున్నట్లు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఆ ప్రశ్నలో... "కింద పేర్కొన్న చట్టాలు, రూల్స్‌ని వాటిని పాస్ చేసిన సంవత్సరంతో ..2వ పేజీలో



## 'పొంచి'..ఉన్న..

# ముప్పు..!!

### ఏపీలో వచ్చే 3 రోజులు వాతావరణం ఇలా..

### అక్కడ మోస్తరు వర్షాలు

ఏపీకి మరో వర్ష గండం ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ. మరి ఇంతకీ వచ్చే 3 రోజులు రాష్ట్రంలో వాతావరణ సూచనలు ఇలా..

భూమధ్య రేఖ ప్రాంత హిందూ మహాసముద్రం, దానికి ఆనుకుని ఉన్న ఆగ్నేయం బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 3.1 కిమీ ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దాని ప్రభావంతో సుమారు డిసెంబర్ 7వ తేది నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి నైరుతి బంగాళాఖాతం మీదుగా డిసెంబర్ 12 నాటికి శ్రీలంక-తమిళనాడు తీరాల వద్దకు చేరుతుంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య/తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయి. దీంతో రాగల మూడు రోజుల్లో ఏపీలో వాతావరణ సూచనలు ఇలా ఉన్నాయి..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం:-** ఈరోజు, రేపు, **ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:-** ఈరోజు, రేపు, **ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ..2వ పేజీలో

## ఏపీ నాలెడ్జ్ హబ్‌గా...


# తయారవుతోంది

నాలెడ్జ్ హబ్‌గా ఏపీ తయారవుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారని చెప్పారు. విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారేనని తెలిపారు.

### ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారు...విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే..

- ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడైనా సాంకేతికతపైనే చర్చ జరుగుతోంది
- భారత్‌లో ఆధార్ సాంకేతికత అనుసంధానంతో అన్ని వివరాలు తెలుస్తున్నాయి
- 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశా..
- పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాం...
- ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పనులు జరిగేవి..
- కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం..
- ఇక నుంచి ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో ముందుకెళ్తాం..
- డీప్ టెక్నాలజీతోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి..
- పర్యాటక రంగంలోనూ కొత్త విధానాలు తీసుకొచ్చేలా ఆలోచనలు చేస్తున్నాం
- ప్రస్తుతం డ్రోన్లు కీలకంగా మారాయి..నదుల అనుసంధానంతో నీటి కొరత ఉండదు
- ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్‌గా ఏపీ మారబోతోంది
- అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది..
- రాష్ట్రానికి ఉన్న వనరుల్లో అధిక తీరప్రాంతం ఒకటి..
- పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాం..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

2లో




**విశాఖపట్నం:** నాలెడ్జ్ హబ్‌గా ఏపీ తయారవుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారని చెప్పారు. విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారేనని తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడైనా సాంకేతికతపైనే చర్చ జరుగుతోంది. దీంతో అనేక నూతన మార్పులు వస్తున్నాయి. జీవితంలో అది ఓ భాగంగా మారింది. భారత్‌లో ఆధార్ సాంకేతికత అనుసంధానంతో అన్ని వివరాలు తెలుస్తున్నాయి. 1995లో

సూర్య

శనివారం 07 డిసెంబర్, 2024

# ఏపీలో హైవేలపై 18 ఫ్లైఓవర్ల నిర్మాణం

**గుంటూరు మిర్చియార్డు వద్ద నిర్మిస్తున్న వంతెన జనవరి 6వ తేదీకల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం**

**ఎన్‌హెచ్-16పై నాగులుప్పలపాడు గ్రోత్‌సెంటర్, రాజుపాలెం జంక్షన్ల వద్ద తలపెట్టిన వంతెనల నిర్మాణాలకు అనుమతి లేఖలు ఇచ్చాం**

**రణస్థలం టౌన్ పోర్షన్‌తో పాటు ఎన్‌హెచ్-44పై కియా వద్ద తలపెట్టిన ఫ్లైఓవర్ల నిర్మాణాలకు బిడ్లు పిలిచాం**

**ఎన్‌హెచ్-16లో శ్రీసిటీ జీరో పాయింట్, చిల్లకూరు సెంటర్ల వద్ద తలపెట్టిన ఫ్లైఓవర్ల నిర్మాణాలకు బిడ్లు పిలవాల్సి ఉంది**

**కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ**

**దిల్లీ:** ఏపీలో జాతీయ రహదారులపై రూ.1,046 కోట్ల నిధులతో చేపట్టిన 18 ఫ్లైఓవర్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. లోక్‌సభలో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'ఎన్‌హెచ్-216ఎపై మోరంపూడి, జొన్నాడ, ఉండ్రాజవరం జంక్షన్, తేతలి, కైకరం వద్ద నిర్మిస్తున్న 5 వంతెనలు 2025 ఏప్రిల్ 2 నాటికి పూర్తవుతాయి. ఎన్‌హెచ్-16పై గొలగమూడి జంక్షన్, నెల్లూరు టీ జంక్షన్ల వద్ద నిర్మిస్తున్న రెండు వంతెనలు 2025 సెప్టెంబర్ 11కి, విశాఖపట్నం ఎయిర్‌పోర్టు జంక్షన్ వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ 2025 ఫిబ్రవరి 15కి, గుంటూరు మిర్చియార్డు వద్ద నిర్మిస్తున్న వంతెన జనవరి 6వ తేదీకల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్‌హెచ్-16పై నాగులుప్పలపాడు గ్రోత్‌సెంటర్, రాజుపాలెం జంక్షన్ల వద్ద తలపెట్టిన వంతెనల నిర్మాణాలకు అనుమతి లేఖలు ఇచ్చాం. ఇదే హైవేలో రాజుపాలెం క్రాస్‌రోడ్డు, జొన్నతాళి క్రాస్‌రోడ్డు, చెవ్వూరు క్రాస్‌రోడ్డు, రణస్థలం టౌన్ పోర్షన్‌తో పాటు ఎన్‌హెచ్-44పై కియా వద్ద తలపెట్టిన ఫ్లైఓవర్ల నిర్మాణాలకు బిడ్లు పిలిచాం. ఎన్‌హెచ్-16లో శ్రీసిటీ జీరో పాయింట్, చిల్లకూరు సెంటర్ల వద్ద తలపెట్టిన ఫ్లైఓవర్ల నిర్మాణాలకు బిడ్లు పిలవాల్సి ఉంది' అని గడ్కరీ వివరించారు.



## ఏపీ నాలెడ్జ్ హబ్‌గా తయారవుతోంది

**(మొదటిపేజి తరువాయి)** తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశా. పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాం. ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పనులు జరిగేవి. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం. ఇక నుంచి ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో ముందుకెళ్తాం. డీప్ టెక్నాలజీతోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. పర్యాటక రంగంలోనూ కొత్త విధానాలు తీసుకొచ్చేలా ఆలోచనలు చేస్తున్నాం. ప్రస్తుతం డ్రోన్లు కూడా కీలకంగా మారాయి. వాటితోనూ అన్ని పనులు చేసుకునే పరిస్థితికి వచ్చాం. నదుల అనుసంధానంతో నీటి కొరత ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్‌గా ఏపీ మారబోతోంది. అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. రాష్ట్రానికి ఉన్న వనరుల్లో అధిక తీరప్రాంతం ఒకటి. పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాం"అని చంద్రబాబు అన్నారు.

## పొంచి ఉన్న ముప్పు..!!




**రాయలసీమ:- ఈరోజు, రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది.

## రెడీ అయిన తెలంగాణ తల్లి విగ్రహం..

**పాత విగ్రహానికి కొత్త విగ్రహానికి తేడా ఏంటంటే?**

**తెలంగాణ విగ్రహం ఎట్టకేలకు రెడీ అయింది. తాజాగా తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. ఈ విగ్రహం సాధారణ మహిళను పోలినట్లుగా ఉంది.**



తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను తాజాగా ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. డిసెంబర్ 9న సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. పోరాట స్ఫూర్తిని ప్రతిధ్వనించేలా పిడికెల్లో బిగిసిన చేతులతో, నుదుటిన ఎర్రటి కుంకుమ బొట్టుతో చెవికి బంగారు కమ్మలతో, ఆకుపచ్చ రంగు చీరలో, ఎడమ చేతిలో కంకి, మొక్కజొన్న కంకి, చేతికి ఎర్రటి ఆకుపచ్చ గాజులు, కాలికి మెట్టెలు గజ్జలు, ముక్కుకి ముక్కు పడక, మెడలో మూడు రకాల ఆభరణాలు ధరించి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ నమూనాని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విగ్రహం సాధారణ మహిళను పోలినట్లుగా ఉంది. సచివాలయంలోని ప్రాంగణంలో 20 అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. సగటు తెలంగాణ ఆడపడుచుకు ప్రతిబింబంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దారు. తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఈ నెల 9న లక్ష మంది మహిళలతో కలిసి విగ్రహావిష్కరణ చేయనున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసిఆర్‌తో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్లుకు సైతం ప్రభుత్వం ఆహ్వానం పంపనుంది. వీరితోపాటు తెలంగాణ ఉద్యమకారులకు మేధావులకు విద్యావంతులకు వివిధ రంగాల్లో ప్రముఖులందరికీ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఆహ్వానాలు అందనున్నాయి.

# తప్పు చేస్తే ప్రొటోకాల్స్ ఉండవ్

**(మొదటిపేజి తరువాయి)** గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని హెచ్‌ఎండీఏ మైదానంలో హోంశాఖ శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో సీఎం మాట్లాడారు. 'సమాజంలో అత్యంత ఎక్కువగా కష్టపడేది, అందరికంటే ఎక్కువ విమర్శలు ఎదుర్కొనేది పోలీసులే. కొద్దిమంది పోలీసుల తీరు




మొత్తం శాఖపై విమర్శలకు కారణమవుతోంది. ఈ ప్రభుత్వంలో మీకు స్వేచ్ఛ ఉంటుంది. రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. ప్రజాస్వామ్యాన్ని, బాధితులను కాపాడేందుకు దీన్ని వినియోగించాలి. ఎవరైనా ఠాణాలకు వచ్చి దాబు, దర్పం ప్రదర్శిస్తే కఠినంగా వ్యవహరించండి. అలాంటివారిని ఉపేక్షిస్తే మీరు చేతకానివారనే సందేశమిచ్చినట్లవుతుంది. నేరగాళ్లకు ప్రొటోకాల్స్ పాటిస్తే మీరు ఉద్యోగాలు చేయలేరు. మేం ఎంత చేసినా మీరు వ్యవహరించే తీరుతోనే ప్రభుత్వానికి పేరు వస్తుంది. మీ సమస్యలేమున్నా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురండి. నేనూ మీకు అందుబాటులో ఉంటా.

**విద్యాసంస్థల్లో మత్తుమందులకు యాజమాన్యాలూ బాధ్యులే...** సైబర్‌నేరాలు, మత్తుమందుల వంటివి పెద్ద నేరాలుగా మారిపోయాయి. పోలీసు సిబ్బందిలో బీటెక్, ఎంటెక్, పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యావంతులను గుర్తించి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ తరహాలో సైబర్‌నేరాలు, డ్రగ్స్ నేరాల విశ్లేషణకు వినియోగించుకోవాలి. రాబోయే రోజుల్లో సైబర్‌నేరాలు తీవ్రంగా విస్తరించే ప్రమాదం ఉంది. సైబర్ నేరస్థుల నుంచి గత ఏడాది రూ.పది కోట్లు రికవరీ చేస్తే ఈసారి రూ.వంద కోట్లు రాబట్టగలిగాం. గత పదేళ్లుగా గంజాయి, కొకైన్ వంటివి ప్రజలను పీడించాయి. అందుకే టీజీన్యాబ్‌ను బలోపేతం చేసి ప్రత్యేక పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశాం. దీంతో రాష్ట్రంలో మత్తుమందుల విక్రేతలు భయపడుతున్నారు. విద్యాసంస్థల్లో మత్తుమందుల కేసులు వస్తే ఆయా సంస్థల యజమానులనూ బాధ్యులను చేయాలి. విద్యాసంస్థల్లో మత్తుమందుల నివారణకు యాజమాన్యాలు సుశిక్షిత సిబ్బందిని నియమించుకోవాలి. పిల్లల ప్రవర్తనలో మార్పును గుర్తించాల్సిన బాధ్యత కూడా యాజమాన్యాలపైనే ఉంది. అందుకే విద్యాసంస్థల యాజమాన్యాలను పిలిపించి చర్చించాలని పోలీసు కమిషనర్లను ఆదేశించాం. దీనికి సహకరించకపోతే కఠిన చర్యలు తప్పవు. మత్తుమందుల కేసులు నాలుగైదేళ్ల తర్వాత వీగిపోతున్నాయి. ఈ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చూడాలి. సైబర్ నేరాల్లోనూ శిక్షల శాతం పెరగాలి. ప్రత్యేక న్యాయస్థానాలు పెట్టి ఆరు నెలల్లోనే తీర్పులు వచ్చేలా చూడాలి. దీనిపై త్వరలోనే సమీక్ష చేస్తా.

**ట్రాన్స్‌జెండర్లను జనజీవన స్రవంతిలోకి తెస్తాం...** రాజధానిలో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములను కాపాడుకోవాలి. కాలుష్యం, ట్రాఫిక్ వంటి తీవ్ర సమస్యలను పరిష్కరించాలి. ఈ అంశాలకు పోలీసులు సమయం కేటాయించాలి. ట్రాఫిక్ కూడళ్ల వద్ద సంచరించే ట్రాన్స్‌జెండర్లకు సునిశిత దృష్టి ఉంటుంది. సిగ్నల్స్ ఎప్పుడు మారుతాయో వారికి క్షుణ్నంగా తెలుసు. అందుకే ట్రాఫిక్ నియంత్రణలో వారిని సహాయకులుగా తీసుకోవాలని చెప్పా. నిర్లక్ష్యానికి గురైన ట్రాన్స్‌జెండర్లను జనజీవనస్రవంతిలోకి తెచ్చే బాధ్యత మాది. ఇప్పుడు 50 మందిని ట్రాఫిక్ విధుల్లో నియమించాం. భవిష్యత్తులో మరింత మందిని నియమిస్తాం. వారికి ఇందిరమ్మ, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తాం. ఈ ప్రభుత్వం మిమ్మల్ని ఆదుకుంటుంది. ఎవరూ ఆత్మన్యూనతకు లోనుకావద్దు. క్రమశిక్షణతో మెలుగుతూ దరఖాస్తులు చేసుకోండి' అని ముఖ్యమంత్రి సూచించారు. విధినిర్వహణలో తీరిక లేకపోవడం వల్ల పోలీసులు తమ పిల్లల కెరీర్‌పై తగిన దృష్టి పెట్టలేరని, అందుకే పోలీసు పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీసు పాఠశాలను వచ్చే ఏడాది ప్రారంభించబోతున్నామని ఆయన తెలిపారు.

**ఖమ్మం వరదలతోనే ఎస్డీఆర్ఎఫ్ ఆలోచన -భట్టి విక్రమార్క** ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఖమ్మంలో ఎదురైన ఆకస్మిక వరదల నేపథ్యంలోనే రాష్ట్రంలోనూ ప్రత్యేకంగా విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) ఏర్పాటుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. పోలీసు శాఖలోని నిపుణులతో ఈ దళాన్ని ఏర్పాటు చేశామన్నారు. 'ఉద్దేశపూర్వకంగా హైదరాబాద్‌లో శాంతిభద్రతల సమస్యలు సృష్టించే వారి కుట్రలు సాగనివ్వబోం. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కేంద్రానికి చెందిన జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్)పై ఆధారపడాల్సి వచ్చేది. వారు వచ్చే వరకు జరగాల్సిన నష్టం జరిగిపోయేది. అందుకే రాష్ట్ర దళాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాం. ప్రజలకు రక్షణ, ధైర్యం కల్పిస్తున్న పోలీసు వ్యవస్థకు ఎలాంటి అవసరాలున్నా తీర్చడానికి సర్కారు సిద్ధంగా ఉంది. ట్రాన్స్‌జెండర్లకు శిక్షణ ఇచ్చి పోలీసు శాఖలోకి తీసుకున్న ఏకైక మానవీయ ప్రభుత్వం మాది. ఈ నిర్ణయం దేశానికే ఆదర్శం' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, లక్ష్మీకాంతరావు, మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి రవిగుప్తా, డీజీపీ డా.జితేందర్, హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటెలిజెన్స్, అగ్నిమాపకశాఖ, జైళ్లశాఖల డీజీలు శివధర్‌రెడ్డి, నాగిరెడ్డి, సౌమ్యమిశ్రా తదితరులు పాల్గొన్నారు.

**ఎస్‌డీఆర్ఎఫ్ సేవలు ప్రారంభించిన సీఎం...** రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) సేవల్ని సంబంధిత లోగోను ఆవిష్కరించి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ట్యాంక్‌బండ్ సమీపంలోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఆ విభాగానికి చెందిన వాహనాలు, బోట్లకు జెండా ఊపారు. వేడుకల సందర్భంగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అధునాతన ఆయుధాలను ఆసక్తిగా పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రత, జైళ్లు, సీఐడీ, అగ్నిమాపక, నిఘా, బాంబు విచ్ఛిన్నం, సైబర్ సెక్యూరిటీ, క్రైం ఇన్వెస్టిగేషన్, యాంటీ నార్కోటిక్స్ విభాగాల స్టాళ్లను తిలకించారు. అనంతరం సభా ప్రాంగణంలో పోలీసులు చేసిన పలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ముందుగా పైప్, బ్రాస్ బ్యాండ్ ప్రదర్శనతో ముఖ్యమంత్రికి పోలీసుశాఖ స్వాగతం పలికింది. ఉగ్రవాద దాడులను సమర్థంగా ఎదుర్కోవడం, ప్రజలను రక్షించే తీరుపై ఆక్టోపస్ బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. మాదకద్రవ్యాలు పసిగట్టడం, అనుమానిత వస్తువుల గుర్తింపుపై 'లూసీ', 'రాకీ', 'శ్యామ్' అనే పోలీసు జాగిలాల ప్రదర్శన కూడా ఆసక్తికరంగా సాగింది. 'మాయ' అనే జాగిలం తన క్యాట్‌వాక్‌తో నవ్వులు పూయించింది. హోంగార్డుల రైజింగ్‌డే సందర్భంగా.. సీఎం రేవంత్‌రెడ్డి బొనాంజా ప్రకటించారు. వారికి ప్రస్తుతమున్న రూ.921 రోజువారీ వేతనాన్ని రూ.1000కి పెంచారు. హోంగార్డులు ప్రమాదవశాత్తు చనిపోతే గతంలో నష్టపరిహారం ఉండేది కాదు. ఇప్పుడు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుంచి రూ.200కు పెంచారు. ప్రభుత్వోద్యోగులకు ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని జనవరి 1 నుంచి హోంగార్డులకూ వర్తింపజేస్తామని వెల్లడించారు.

# గ్రూప్-1 రద్దు కుదరదు

**(మొదటిపేజి తరువాయి)** జత చేయండి" అని చెబుతూ అందులో అటవీ సంరక్షణ చట్టం, జాతీయ హరిత ట్రైబ్యునల్ చట్టం, వన్యప్రాణుల సంరక్షణ చట్టం, హాజార్డస్ వేస్ట్ మేనేజ్‌మెంట్ హ్యాండ్లింగ్ అండ్ ట్రాన్స్‌బౌండరీ మూవ్‌మెంట్ ఫస్ట్ అమెండ్‌మెంట్ రూల్స్ గురించి ఇచ్చారని పేర్కొన్నారు. అప్పుడు జస్టిస్ పీఎస్‌నరసింహ జోక్యం చేసుకుంటూ "ఈ పరీక్షలో నేనైతే కచ్చితంగా ఫెయిల్ అవుతా" అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఈ ప్రశ్నల ద్వారా మనుషుల జ్ఞాపకశక్తిని పరీక్షించాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. వీటిని మొదట మీపైనే పరీక్షిస్తానని పేర్కొంటూ గ్రీన్ ట్రైబ్యునల్ యాక్ట్ ఏ సంవత్సరంలో పాస్ చేశారో చెప్పండని టీజీఎస్‌పీఎస్సీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డిని అడిగారు. ఆయన స్పందిస్తూ తాను మొత్తం 13 ప్రశ్నలను చూశానని, అందులో ఒక్కదానికి మాత్రమే సమాధానం తెలుసని నవ్వుతూ బదులిచ్చారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం ఎప్పుడు పాసైందని జస్టిస్ నరసింహ మరో ప్రశ్న సంధించగా... పిటిషనర్ తరఫు న్యాయవాది 1972 అని చెప్పారు. అయితే, హాజార్డస్‌వేస్ట్ అమెండ్‌మెంట్ రూల్స్ ఏ సంవత్సరం వచ్చాయని ప్రశ్నిస్తూ ఇచ్చిన ఆప్షన్లలో సరైన సమాధానం లేదన్నారు. అందుకు జస్టిస్ పీఎస్‌నరసింహ స్పందిస్తూ "భారతీయ సమాజంగా మనం పరీక్ష ప్రక్రియను తప్పుల్లేకుండా తీర్చిదిద్దామా" అని ప్రశ్నించారు.

**మానవ తప్పిదం అనివార్యం-జస్టిస్ నరసింహ**

మనలో మానవ తప్పిదం అనివార్యమని, కృత్రిమమేధకు, మనకు మధ్య ఉన్న స్పష్టమైన తేడా అదేనని జస్టిస్ పీఎస్‌నరసింహ అభిప్రాయపడ్డారు. "నేను నిన్న పాటలను కూర్చే ఓ సంగీత దర్శకుడితో కూర్చున్నా. ఆయన పిల్లనగ్రోవి వాయిస్తున్నప్పుడు బీట్, ఇతర రిథమ్స్‌ను అందించాలని తన పక్కనున్న వారిని కాకుండా సాఫ్ట్‌వేర్‌ను అడిగారు. అది బీట్, రిథమ్‌ను కచ్చితత్వంతో అందించింది. దాంతో సంగీత దర్శకుడు అందులో హ్యూమనైజేషన్‌ను యాడ్ చేయాలని సూచించారు. అప్పుడు కృత్రిమమేధ సాఫ్ట్‌వేర్ మనుషులు చేసినట్లుగానే ఒకచోట బీట్ తప్పు పోయినట్లు, మరోచోట ఎవరో దగ్గినట్లు చూపించే ప్రయత్నం చేసింది. దాన్ని చూసి మన దుర్బలతలు, మనం చేసిన పొరపాట్లను బట్టే మనిషి జీవితాలను నిర్వచిస్తున్నారు తప్పితే మనలో ఉన్న పరిపూర్ణతను బట్టికాదని నాకు అంతిమంగా అనిపించింది" అని జస్టిస్ పీఎస్‌నరసింహ విచారం వ్యక్తంచేశారు. ఇదివరకు రాజస్థాన్ జ్యుడిషియల్ ఆఫీసర్స్ పరీక్ష 11, 12 సార్లు వాయిదా పడిందని, అప్పట్లో దానికోసం జారీచేసిన ప్రతి నోటిఫికేషన్‌ను సవాల్ చేయడమే అందుకు కారణమని ఉదహరించారు. వ్యక్తిగత అంశాల కంటే ఉద్యోగకల్పనకు సంబంధించిన అంశాలకే రక్షణ కల్పించాల్సి ఉంటుందని అభిప్రాయపడుతూ గ్రూప్-1 పరీక్షలను సవాల్ చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## సూర్యునిపై యూరప్ తాజా అధ్యయనం..

**ఇస్రో ప్రయోగానికి తేడా ఇదే..**



భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఒక్కో కీలక ప్రయోగాన్ని విజయవంతం చేసుకుంటూ.. అంతరిక్ష ప్రయోగాల్లో ప్రపంచ దేశాల సరసన భారత్ తన పరిధిని పెంచుకుంటూ వెళుతోంది. చంద్రుడుపై వరుసగా మూడు ప్రయోగాలు చేపట్టి నాసా లాంటి సంస్థలకు సైతం సాధ్యం కానీ ఎన్నో రహస్యాలను ఇస్రో బయట పెట్టింది.

చంద్రయాన్ మంగళయాన్ తరువాత ఆదిత్య యాన్ పేరుతో ఆదిత్య %ూ%1 ఉపగ్రహాన్ని ప్రయోగించిన ఇస్రో విజయవంతంగా నిర్దేశిత కక్షలోకి ప్రయాణించి పరిశోధనలను మొదలుపెట్టింది. తాజాగా యూరప్‌కు చెందిన యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ప్రోబ్ 3 పేరుతో మూడు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తూ ప్రయోగాన్ని చేపట్టింది. అయితే ఈ ప్రయోగం కోసం భారత్‌ను సాయం కోరింది. రెండు రోజుల క్రితమే ఇస్రో శ్రీహరికోట నుంచి యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తలపెట్టిన ప్రోబ్ 3 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది. ఈ ప్రయోగం కూడా సూర్యుడిపై పరిశోధనలు చేసేందుకు కావడం విశేషం.

**సూర్యుడిపై ఇస్రో ప్రయోగం ఎందుకంటే..?** 2023 సెప్టెంబర్ 2న ఇస్రో ఆదిత్య ఎల్ వన్ ప్రయోగాన్ని మొదలుపెట్టింది. ఐదు నెలల పాటు సుదీర్ఘంగా ప్రయాణించిన ఆదిత్య ఎల్ వన్ ఉపగ్రహం.. మరి 25న సూర్యుడు పై పరిశోధనల కోసం హాలో ఆర్బిట్ లో ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రవేశపెట్టింది ఇస్రో. సూర్యునిపై ఉన్న వాతావరణం లో క్రోమోస్ఫియర్ అలాగే కరోనా పరిస్థితులను అధ్యయం చేయడం.. సూర్యుడి కణాల్లో ఉన్న డైనమిక్స్ అధ్యయనం కోసం సమాచారాన్ని అందించే పార్టికల్ ప్లాస్మా వాతావరణాన్ని గుర్తించడం కోసం కీలకంగా దోహదపడుతుంది. సూర్యుడి పై ఉన్న కరోనా పొరల వద్ద సాంద్రత వాటి వేగం ఉష్ణోగ్రత ఏ స్థాయిలో ఉంది అనేది స్పష్టంగా, సౌర తుఫానులు ఏర్పడే ముందే సమాచారం అందేలా గుర్తించడం కోసం ఉపయోగపడుతుంది. సౌర తుఫానుల కారణంగా ఇటీవల ఎలాన్ మాస్క్ ప్రవేశపెట్టిన అంతరిక్షంలోని వందలాది ఉపగ్రహాలు కూలిపోయాయి. అలాంటప్పుడు సౌర తుఫాను వల్ల జరిగే నష్టాన్ని నివారించడం కోసం కీలకమైన సమాచారం తెలుసుకోవడం కోసం ఇస్రో చేపట్టిన ఈ ప్రయోగం ద్వారా పడుతుంది. దాదాపు 11 నెలల నుంచి ఇస్రో ఆదిత్య ఎల్ వన్ ద్వారా సూర్యుని కక్ష్యలో అనేక కీలక రహస్యాలను కనిపెట్టగలిగింది.

**యూరప్ చేసే ఈ ప్రయోగం ఎందుకంటే..** యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తాజాగా తలపెట్టిన ప్రోబ్ 3 మిషన్ భారత్ నుంచి ప్రయోగం జరిగింది. సహకారంతో ఈ కీలక ప్రయోగాన్ని చేపట్టింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ చేపట్టిన ఈ ప్రయోగం కూడా సూర్యుడిపై ఉన్న వాతావరణాన్ని అధ్యయనం చేయడం కోసమే.. సూర్య కక్షలో ఉన్న వాతావరణ పరిస్థితుల అధ్యయనంతో పాటు కృత్రిమంగా సూర్యగ్రహణాన్ని సృష్టించే సాంకేతికతతో ఈ ప్రయోగం జరిగింది. భారత్ చేపట్టిన సూర్యుని వాతావరణంలోని కరోనా పై అధ్యయనం చేయడం కోసం కృత్రిమ సూర్యగ్రహనాన్ని సృష్టించడం ఈ ప్రయోగం ప్రత్యేకత. ఇందులోని రెండు ఉపగ్రహాలు సమాంతరంగా 150 మీటర్ల దూరంలో సూర్యునితో నేరుగా సమలేఖనం చేసి ఒకదాని నీడను మరొక దానిపై పంపుతుంది. దీని ద్వారా సూర్యగ్రహణం ఏర్పడిన సమయంలో ఉన్న పరిస్థితులు అక్కడ ఉన్న సమయంలో సూర్యుని కక్షలో ఉన్న వాతావరణ పరిస్థితులను సరిగ్గా అధ్యయనం చేయడం కోసం ఉపయోగపడుతుందని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తెలిపింది. ఇప్పటిదాకా సూర్యునిపై పలు అంతరిక్ష సంస్థలు పరిశోధనలు చేసినా ఈ టెక్నాలజీ మాత్రం ప్రత్యేకంగా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ చెప్పుకుంటోంది.

### అయ్యో చిట్టి తల్లి!.. ఆడుకుంటూ వెళ్లి పిల్లర్ల మధ్యలో ఇరుక్కున్న తల.. సుత్తితో కొడుతూ..

ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఆహార కల్తీ ఘటనలు కలకలం సృష్టిస్తుంటే, పాఠశాల భవనాలు, పరిసరాలు ప్రభుత్వానికి మరో సమస్యను తెచ్చిపెడుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినికి పెను ప్రమాదమే తప్పింది. అచ్చంపేట మండలం పులిజాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న ఓ విద్యార్థిని ఉపాధ్యాయులు, తోటి గ్రామస్తులను పరుగులు పెట్టించింది. పాఠశాలలోని రెండు పిల్లర్ల మధ్యలో విద్యార్థిని తల ఇరుక్కుపోయింది. మూడవ తరగతి చదువుతున్న బాలిక తోటి విద్యార్థినిలతో ఆడుకుంటుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పిల్లర్ల మధ్య తల ఇరుక్కుపోవడంతో విద్యార్థిని కేకలు వేసింది. ఈ విషయాన్ని గమనించిన తోటి విద్యార్థులు వెంటనే ఆఫీసు రూంలో ఉన్న ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి వెళ్లి విద్యార్థిని తలను బయటకు తీసే ప్రయత్నం చేశారు. అయితే ఉపాధ్యాయులు చేసిన ప్రయత్నాలతో సాధ్యపడలేదు. దీంతో గ్రామస్థుల సహకారం కోరారు. గ్రామంలో ఇల్లు కడుతున్న మేస్త్రీలకు సమాచారం అందించారు. కొంతమంది కూలీలతో వచ్చి సుత్తి, సానెం ఉపయోగించి పిల్లర్లను చిన్న చిన్న ముక్కలుగా తొలగించారు. ఈ క్రమంలో విద్యార్థినికి ఎలాంటి గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

### లింగాల ఎస్సీ కాలనీలో
# పులి అడుగుజాడలు



**లింగాలడిసెంబర్ 06సూర్యన్యూస్:** నియోజకవర్గం పరిధిలోని లింగాల గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో పులి సంచరించిందని పులిని చూశానని శుక్రవారం ఎస్సీ కాలనీకి చెందిన బయన్న అనే వ్యక్తి తెలిపారు. లింగాల ఎస్సీ కాలనీలో పులి అడుగుజాడలు కనిపించడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే లింగాలలో సంచరిస్తున్న పులిని పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల ఈ ప్రాంతాల్లో, పులిపిల్ల సంచరించిన వీడియో వైరల్ అయింది.

### అందరికీ హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత
# అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**పామిడి డిసెంబర్06సూర్య న్యూస్** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఎందరికి స్ఫూర్తిగా నిలిచి భారత రాజ్యాంగ నిర్మాతగా



పేరుగాంచిన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఎద్దులపల్లి సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు అనంతరం శివ అంజి చలపతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అందరివాడు డాక్టర్ అంబేద్కర్ అతి చిన్న వయసులోనే మన కోసం ఎన్నో అవమానాలు పడి ఎందరిలో ఎదిరించి ఎందరి గుండెల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకొని మహానుభావుడు ఆ రోజుల్లో మనకోసం ఎంతో కష్టపడి రాజ్యాంగం కోసం హక్కులు కల్పించిన మహానుభావుడు అందరివాడు రాజ్యాంగ నిర్మాత వర్ధంతి సందర్భంగా ఈ రోజు మనమందరం హాయిగా స్వతంత్రంగా తిరుగుతున్నామంటే మహానుభావులు చేసిన పుణ్యమే అని చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొట్టాల సూరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిసెంబరు 11 నుంచి వైయస్ఆర్‌సీపీ పోరుబాట

### డిసెంబర్ 27న విద్యుత్ పై పోరాటం
### జనవరి 3న ఫీజు రీయింబర్స్మెంట్ పై పోరాటం:
### స్పష్టం చేసిన మాజీ ఎమ్మెల్యే


**కావలి డిసెంబర్ 06 సూర్య న్యూస్** వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు డిసెంబర్ 11 డిసెంబర్ 27 జనవరి మూడో తారీఖున అన్ని జిల్లాలు



నియోజకవర్గాలలోని వైఎస్సార్సీపీ కార్య నాయకులు, కార్యకర్తలు కలెక్టర్లు కార్యాలయంలో వినతి పత్రాలు అందజేయాలని పిలుపుమేరకు కావలి పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అధ్యక్షతన డిసెంబర్ 11వ తారీఖున రైతులకు అందవలసిన సంక్షేమ సబ్సిడీపై జిల్లాలో పోరుబాట పట్టనున్నారు. నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే డిసెంబర్ 27వ తారీఖున పెంచిన విద్యుత్ చార్జీలపై కూడా ధర్నా చేపట్టాల్సి ఉంటుందని కార్యకర్తలకు నాయకులకు ముందుగా తెలిపారు.కొత్త ఏడాది జనవరి మూడో తారీఖున విద్యార్థులకు అవసరమైన ఫీజు రియింబర్స్మెంట్ పై కూడా అన్ని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి సమస్యలపై పోరాడేందుకు కృషి చెయ్యాలని కోరారు. పై కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 6 ను ఫాసిస్ట్ వ్యతిరేక దినంగా
# నిర్వహించిన ఎస్డిపిఐ


**హొళగుంద డిసెంబర్ 06 సూర్య న్యూస్:** మండలంలోని ఆ బి సి కాలనీ నందు %ా ఇ.ా ×% ఆలూరు అసెంబ్లీ కార్యవర్గం తరుపున శుక్రవారం ప్రతిక సమావేశ నిర్వహించారు. ఈ



సమావేశంలో ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ 1992 డిసెంబర్ 6న, హిందుత్వ భావజాలానికి అనుకూలమైన ఆర్ఎస్ఎస్ మరియు బీజేపీ నేతృత్వంలో పనిచేసే కరసేవకులు, కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తు బాబ్రీ మసీదును కూల్చివేశారు. ఈ ఘటన మత సామరస్యాన్ని తీవ్రంగా దెబ్బతీసి, భారత చరిత్రలో చీకటి దినంగా నిలిచిందన్నారు. ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్, మరియు అనుబంధ సంస్థలు హిందూ-ముస్లిం సామాజిక విభజనకు దారితీసే విధంగా ఉద్యమాన్ని ప్రేరేపించాయని,ఈ ఘటన తరువాత, దేశవ్యాప్తంగా మత ఘర్షణలు చోటుచేసుకుని వేలాది మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. డిసెంబర్ 6 ను ఫాసిస్ట్ వ్యతిరేక దినంగా నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు మరియు 1991 వర్షిప్ యాక్ట్ ను పరిరక్షించాలని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సుబాన్ ఉపాధ్యక్షులు కే.అబ్దుల్ రెహమాన్ కార్యదర్శి కే.సలాం తదితరులు పాల్గొన్నారు.

### అల్లూరు లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

**కావలి డిసెంబర్ 05 సూర్య న్యూస్** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అల్లూరు మండల జనసేన పార్టీ ఇంచార్జ్ కారుమంచి కార్తిక శర్మ ఆధ్వర్యంలో



అల్లూరు పాత బస్టాండ్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు.భారతరత్న బిరుదాంకితుడు దేశ రాజ్యాంగ రూప కల్పనలో ప్రముఖ పాత్ర పోషించిన విశ్వవిజ్ఞాని భారతదేశ కీర్తి-ప్రతిష్టలను ప్రపంచయిల్లలు దాటేలా చాటిచెప్పిన మహనీయుడు అని కొనియాడారు. అంటరానితనం,కులవివక్ష,కుల నిర్మూలనకోసం అహర్నిశలు శ్రమించిన సమరయోధుడు అని చెప్పారు. ఫీరాన్ రాజ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చూపిన బాటలో పయనిద్దాం,వారి ఆశయ సాధనలో భాగస్వాములవుదాం"అదే మనం ఆయనకిచ్చే ఘన నివాళులు అని కొనియాడారు .ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేట రాఘవయ్య(బాబాయ్) మోపూరు జనసేన నాయకులు బుర్రి మల్లికార్జున రావు సందీప్, వెంకటేశ్వర్లు, చేపూరు సుబ్రహ్మణ్యం, కడప కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.

# ధనముతో సాధించలేనిది విద్యతో సాధించవచ్చు

### అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాధికారం ... అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకుంటాం ..కసాపురంలో అంబేద్కర్ 68వ వర్ధంతి
### ఆ మహనీయునికి ఘననివాళులు...ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్ మాదిగ

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్ 06 సూర్య న్యూస్** ధనముతో సాధించలేనిది విద్యతో సాధించవచ్చునని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్ మాదిగ పేర్కొన్నారు.శుక్రవారం అనంతపురం జిల్లా కసాపురం గ్రామంలో రోడ్డు పక్కన అంబేద్కర్ విగ్రహం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను కేవల్ స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆ మహానేతకు పూలమాలవేసి నివాళులు ఘనంగా అర్పించారు. జోహార్ బిఆర్ అంబేద్కర్ జోహార్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్ మాట్లాడుతూ,కుల వ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత కోట్లాది ప్రజల జీవితాలకు మానవీయ హుందాను నిరాకరించాయి. ఇలాంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. అన్ని గుర్తు చేశారు .దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరం చేసిన అగ్రకుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో 'మహద్ చెరువు' పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది భారతదేశంలోనే మొదటి మానవ హక్కుల ఉద్యమం. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక కుట్రల వలన అవి ఆచరణ సాధ్యం కానప్పటికీ నేటి రిజర్వేషన్ వ్యవస్థకు మూలమైనవి. 1927లో అంబేద్కర్ బహిష్కృత భారత్ అనే పత్రికలో తిలక్ అంటరానివాడిగా పుట్టి ఉంటే స్వరాజ్యం నా జన్మ హక్కు అనేవాడు కాదు, అస్పృశ్యతా నివారణ నా ధ్యేయం, నా జన్మ హక్కు అని నినదించేవాడని రాశారన్నారు. అంబేద్కర్ రాకతో అణచివేతపై దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయస్థాయికి విస్తరించాయి అవి బోధించు సమీకరించు, పోరాడు అనే నినాదాలతో అందరిని సంఘటితం చేశాయి. అస్పృశ్యత, అంటరానితనం వంటి సమస్యల పరిష్కారంలో గాంధీతో అంబేద్కర్ విభేదించారు.





అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కారం దొరకదని భావించారు. అందుకే వీరికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను పొందుపరిచారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించారు. మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రాశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి 'భారత రాజ్యాంగ పితగా వెలు గొందారు. పీడనకు గురైన వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్స్ కల్పించారు. అగ్రకులాల కుట్రలు ఛేదించి అందరికీ ఓటు హక్కును కల్పించి, రాజకీయ సమానత్వం సాధించారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడారు ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలకు సబబైన పరిష్కారం చూపారు జీవిత చరమాంకంలో అంబేద్కర్ నా పుట్టుక నా చేతిలో లేదు కానీ, నా చావు నా చేతిలో ఉంది అని ప్రకటించి హిందూ కూడిన బౌద్ధాన్ని స్వీకరించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకుంటూ, అంటరాని వాళ్లని దూషించిన వారికి తగిన శాస్తి చెబుతామని శబ్దము చేసాడు మహనీయుడు చెప్పిన ప్రకారం నడుచుకుంటామన్నారు. 1956 డిసెంబర్ మతాన్ని వీడి మానవీయ విలువలతో 6న తుది శ్వాస విడిచారు. ప్రపంచంలో ఇలాంటి గొప్ప మహనీయుని వర్ధంతి వేడుకలను కోట్లాదిమంది దళితులు తదితరులు అన్ని రాష్ట్రాల్లో దేశాల్లో జరుపుకోవడం ఆశించదగ్గ విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర హక్కుల సంఘం వాల్మీకి నాయకులు ఆదినారాయణ, సంచార జాతుల సంఘం నాయకులు వై శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ జేవీసీ గుంతకల్లు నాయకులు జన్నే మస్తానయ్య, గుంతకల్లు మండల ఎంఆర్పీఎస్ మాజీ అధ్యక్షులు జి పవన్ ఆంజనేయులు, గుంతకల్లు మండల ఉపాధ్యక్షులు జయరాం, ఎమ్మార్పీఎస్ యువ సేననాయకులు రాజేష్ మాదిగ, వినోద్ మాదిగ, రమేష్ మాదిగ, నాగార్జున మాదిగ, గుంతకల్లు సత్యనారాయణపేట ఎస్సీ సెల్ నాయకులు రాజేష్ వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన చిప్పగిరి లో మతిస్థిమితం లేని వ్యక్తి రహదారి వెంట



నడుచుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడు కుమ్మరి శంకరయ్య(65) భార్య, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు... గత కొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయి రోజు రహదారులు వెంట తిరుగుతూ ఉండేవాడన్నారు. అదేవిధంగా శుక్రవారం బయటికి వెళ్లిన అతను గ్రామ సచివాలయం వెనక ఉన్న బావిలో పడి మృతి చెందిన సమాచారం మాకు అందిందని భార్య, గ్రామస్తులు తెలిపారు.మృతుడు కుమ్మరి శంకరయ్య కు కూతుర్లు నలుగురు, ఒక కొడుకు ఉన్నారు. ఈ పేద కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

### మండల ప్రజా పరిషత్ కార్యాలయనీ సందర్శించిన
## స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి

**లింగాల డిసెంబర్ 06 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గం పరిధిలోని లింగాల మండల ప్రజా పరిషత్ కార్యాలయమును శుక్రవారం ఉదయం, మండల స్పెషల్ ఆఫీసర్ యం.వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు, ఆయనకు లింగాల మండల ప్రజా పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లోకేశ్వరరావు స్వాగతం పలికారు మండల లెవెల్ ఆఫీసర్ల అందరితో



పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ గురించి మార్గదర్శకాల ను మండల స్పెషల్ ఆఫీసర్ తో చర్చించడం జరిగినది. ఇందులో ఈఓ(పి ఆర్ %ఓ ఆర్ డి,) జే, ఫ్లోరెన్స్ మరియు ఉపాధి హామీ, ఏపీఓ, గంగరాజు ,ఎంఈఓ, రామకృష్ణయ్య మరియు ఏపీఎం, వెలుగు రామాంజనేయులు పాల్గొన్నారు.


# 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ
### సేవలన్నీ ఉచితం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్...రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి డిసెంబరు 06 సూర్య న్యూస్**







రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, మరియు హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ శాఖామాత్యులు సవితమ్మ, పేర్కొన్నారు. శుక్రవారంపెనుగొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి మండలంలోని నాగినాయిని చెరువు గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల భవనం ఆవరణలో గ్రామంలో రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు.గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్,రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను అంతకుముందు పరిశీలించారు.సదస్సులో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని తాసిల్దార్ చదివి వినిపించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, ఇది మంచి ప్రభుత్వము నేటి నుంచి రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు,వివాదాల పరిష్కారమే అజెండాగా, రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. నేటి నుంచి వచ్చేనెల 8వరకూ 33 రోజులపాటు, సుమారు 17 వేల 564 గ్రామాల్లో సదస్సులు జరగనున్నాయి, 2019కి ముందు భూముల రికార్డులు ఎలా ఉన్నాయి? ప్రస్తుతం ఎలా ఉన్నాయో పరిశీలిస్తారు.సదస్సుల్లో వచ్చే విజ్ఞాపనల్లి 45 రోజుల్లో పరిష్కరించాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది.ప్రజలనుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలవేనని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వే ప్రక్రియలో పలు లోపాలు చోటుచేసుకున్నాయని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.సరైన విధానం, మార్గదర్శకాలు లేకుండా, తగిన సమయం ఇవ్వకుండా హడావిడిగా సర్వే చేయించారని అన్నారు.రీసర్వేలో జరిగిన లోపాలపై సుమారు కొన్ని వేలకు పైగా దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ తమ భూముల రికార్డులను ఒకసారి పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ6 సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇది గొప్ప సదవకాశామని, దీనిని వినియోగించుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో సర్పంచులకు నిధులు కూడా లేకుండా పోయింది, ప్రస్తుత ముఖ్యమంత్రి సర్పంచులకు అధిక ప్రాధాన్యిస్తూ ప్రతి పంచాయతీకి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మన సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకుపోయి అధిక మొత్తం నిధులు మన రాష్ట్రానికి తెప్పించడానికి కృషి చేయుచున్నారని ఆమె తెలిపారు, సర్పంచులతో గ్రామీణ ప్రజలు పనులు చేయించుకోవాలని ఆ బాధ్యత మీ పైన ఉన్నదని తెలిపారు, సచివాల సిబ్బంది కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు మీరు అందజేయాలని సూచించారు.మన రాష్ట్రంలో ఒకటో తేదీని ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయుచున్నామని,ఏ రాష్ట్రంలో కూడా ఇది సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు, దీపం 2 పథకం కింద మహిళలకు సిలిండర్లు పంపిణీ చేయుచున్నామని,పార్టీలు అతీతంగా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వ సేవలన్నీ పూర్తిగా ఉచితంగా పొందవచ్చునని, ప్రజలు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 70 శాతానికి పైగా అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయని తెలిపారు.ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో కూడా సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. వీలైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. జిల్లా అధికారులు, డిప్యుటీ కలెక్టర్లతోపాటు అన్ని శాఖల అధికారులను సదస్సులవద్ద అందుబాటులో ఉంచామని తెలిపారు.వచ్చిన అర్జీలను నిర్దీత వ్యవధిలోగా పరిష్కరిస్తామని చెప్పారు.రోజుకో గ్రామం చొప్పున మొత్తం 33 రోజులపాటు సదస్సులను నిర్వహించేందుకు షెడ్యూల్ను రూపొందించామని తెలిపారు.ప్రతీ అర్జీకి రసీదును అందజేస్తామన్నారు. చిన్న సమస్యపైన కూడా అర్జీ అందజేయవచ్చునని చెప్పారు. సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా వచ్చిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ ఆర్డీఓ ఆనంద్, మండల స్పెషల్ ఆఫీసర్ అశ్వత్ నాయక్, సర్పంచ్, ఎంపీటీసీ వెంకటేష్, లింగప్ప, ఎంపీడీవో విజయలక్ష్మి దేవి, ఎమ్మార్వో రెడ్డి శేఖర్ రెవిన్యూ టీమ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నేతల ఆధ్వర్యంలో

# ఇసుక, బుసక తవ్వకాలు..!

**కృష్ణా /ఘంటసాల డిసెంబర్ 06 సూర్యన్యూస్ :** ఘంటసాల మండలం పాపవినాశనం కృష్ణానదిలో కూటమి నేతల ఆధ్వర్యంలో ఇసుక, బుసక తవ్వకాలను రెండు రోజులుగా



జోరుగా సాగుతున్నాయని స్థానికుల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా చేపడుతున్న ఈ ఇసుక తవ్వకాలను కూటమినేతలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. ట్రాక్టర్కు రూ.1000లు, బాటకు రూ.200ల చొప్పున ఒక్కో ట్రాక్టర్ కు రూ.1200ల వసూలు చేస్తున్నట్లు స్థానికులు చెప్పారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక, బుసక తవ్వకాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన

# జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ

**మచిలీపట్నం డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి రామకృష్ణ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ



మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. న్యాయం, సమానత్వంతో కూడిన సమాజం కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే కూటమిపాలన సాగుతుందని రామకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని రాజకీయాలకు దూరంగా ఉన్న అణగారిన వర్గాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడల చౌదరి, మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, డివిజన్ ఇన్చార్జిలు పీతల నాగేశ్వరరావు, దగాని సుబ్బారావు, మంత్రి పృథ్వి, తోట రాజేష్, నరహరిశెట్టి రామ్ జ్యోతి,రామ్ కిషోర్, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా

# గర్భిణీలకు అల్పాహార విందు

**పామిడి డిసెంబర్0 5 సూర్య న్యూస్** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పామిడి పట్టణ సర్వజన ఆస్పత్రి నందు శుక్రవారం జనసేన పార్టీసీనియర్




నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గర్భవతులు, బాలింతలు,పేషెంట్లకు మరియు వృద్ధులకు దాదాపుగా 250 మందికి పైగా ఉచితంగా ఇడ్లీ వడ చట్నీ పంపిణీ చేయడం జరిగినది అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు చేయడం జరిగింది. ఏది ఏమైనా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడూ సేవ చేయాలని ఉద్దేశంతోనే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నడం మాకు చాలా సంతోషంగా ఉండటమే గాక పార్టీ కోసం ఏ పదవులు ఆశించకుండా పనిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్, శివ కార్తీక్ రెడ్డి , ఉపాధ్యాయులు,ఎస్సీ ఎస్టీ మానిటరీ సభ్యులు సాకే గోవిందు, జనసేన పార్టీ నాయకులు కొట్టాల సూర్యనారాయణ, వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, రాజు, షేక్షావలి, వీర ప్రతాప్, నాగరాజు, సిద్ధూ, నవీను తదితరులు పాల్గొనడం జరిగినది.

# వైయస్సార్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

### నివాళులర్పించిన వైసీపీ శ్రేణులు

**కావలి డిసెంబర్ 06 సూర్య న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని కావలి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



నివాస కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. కావలి పట్టణంలోని వైఎస్ఆర్సిపి శ్రేణులు కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షులు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కావలి మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు.న్యాయం, సమానత్వంతో కూడిన సమాజం కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు.బడుగు, బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అలాగే అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే కాక రాజ్యాంగం అందరికీ సమానమేనంటూ ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని అమలు పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అలాగే రాష్ట్ర నడిబొడ్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దేశ నలుమూలల చర్చించుకునే విధముగా చేసిన ఘనత ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ ఫ్లోర్ లీడర్ కనుమరులపూడి వెంకటనారాయణ పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పండిట్ కామరాజు పరుసు మాలాద్రి చిన్న పుల్లయ్య గుడ్లూరు మాల్యాద్రి నోటా ప్రసాద్ కుందుర్తి శ్రీనివాసులు పట్టణంలోని కౌన్సిలర్లు వైఎస్సార్సీపీ నాయకులు ఎస్సీ సామాజిక వర్గ చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


# కార్మికుడే సర్పంచిగా చలామణీ...!

### 3 ఏళ్లుగా పని చేయకుండానే వేతనం..!

### చిలమత్తూరు పంచాయతీలో వింత వైఖరి..!

### పట్టించుకోని సంబంధిత అధికారులు..!

**చిలమత్తూరు (రూరల్) డిసెంబర్6సూర్య న్యూస్** చిలమత్తూరు గ్రామ పంచాయతీలో కార్మికుడిగా ఉంటున్న వ్యక్తి సర్పంచి మామ కావడంతో తానే సర్పంచి లాగా చలామణీ అవుతూ మూడేళ్లుగా పనిచేయకపోయిన వేతనం తీసుకుంటూ పంచాయతిని అస్తవ్యస్తం చేస్తున్నాడు. కార్మికుడిగా వేతనం తీసుకుంటూ ఇటు సర్పంచిగాను,కాంట్రాక్టర్ గాను చలామణి అవడం లక్షల రూపాలు జేబులో వేసుకోవడం పరిపాటిగా మారింది.వైసిపి ప్రభుత్వం కావడం కోడలు వైసిపి సర్పంచి కావడంతో అధికారులు కూడా మిన్నకున్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇక అలా అవినీతీ సాద్యం కాదని భావించారు. కాని యదాతథంగా అదికారంలో కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికి కార్మికుడిగా పని



చేయకుండా సర్పంచిగా చలామణి అవ్వడం ఆశ్చర్యం కల్గిస్తున్నది. కూటమి ప్రభుత్వంలో ఇటు జనసేనా, టీడీపి నాయకులు గ్రామాల్లో నీటి బోర్లు వంటివి ఏర్పాటు చేశారు.అయితే వారికి బిల్లులు చెల్లించ కుండా తన ఖాతాలో తీర్మాణం చేసుకొని ఎవరో చేసిన పనులకు తన ఖాతాలో బిల్లులు జమ చేసుకుంటున్నాడన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయు. కార్మికుడిగా వేతనం పొందడమే కాకుండా కాంట్రాక్టర్ గాను, తానే సర్పంచి గాను కార్యాలయం లో హల్ చల్ చేయడం పరిపాటిగా మారింది. కార్యదర్శి కూడా ఆ కార్మికుడు చెప్పిందే వేదంగా బావిస్తున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైన ఉన్నత అదికారులు చొరవ చూపి పని చేయని కార్మికుడిని తొలిగించి మరొకరికి అవకాశం కల్పించాలని, సర్పంచిగా చలామణి అవ్వడాన్ని కట్టడి చేసి గ్రామపంచాయతీ అభివృద్ధి కి కృషి చేయాలని ప్రజలు,కూటమి నాయకులు కోరుతున్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎమ్సీపీ ఆధ్వర్యంలో

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**మణుగూరు డిసెంబర్ 06 సూర్య న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని



అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని కొనియాడారు. మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ అగ్రకుల పేదలు భారత రాజ్యాంగ నిర్మాత రచించిన రాజ్యాంగ ఫలాలు దక్కాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అలాంటి మహానుభావులకు పూల మాలలు వేయాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ, కొంకటి రాజలింగం మాదిగ, అర్ర కనకయ్య మాదిగ, ఉసికల కొండయ్య మాదిగ, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పుష్ప2 సినిమా సంబరాలు




**చిలమత్తూరు (రూరల్) డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పాతచామలపల్లి అంబేద్కర్ నగర్ నందు అల్లు అర్జున్ అభిమానులు పుష్ప2సినిమా



విడుదల సందర్భంగా అల్లు అర్జున్ ఫోటోకు పాలాభిషేకం చేసి తర్వాత కేక్ కటింగ్ చేసి చిన్నపిల్లలకు స్వీట్లు పంచుతూ ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ వీరాభిమానులు జి సాయి కిరణ్, జి ఉదయ్ కిరణ్, జి శ్రీకాంత్, ఎస్ బాలాజీ, కే మనోహర్, కే తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ స్ఫూర్తితో రాజ్యాధికార పోరాటం

### డా బిఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి

### ఆ మహనీయునికి ఘననివాళులు

**ఆలూరు డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** కుల వ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత కోట్లాది ప్రజల జీవితాలకు మానవీయ హుందాను నిరాకరించాయి. ఇలాంటి వివక్షపూరిత



సమాజంలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దళిత జాతులను కులం పేరుతో మంచినీటికి దూరం చేసిన అగ్రకుల సమాజానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో 'మహాద్ చెరువు' పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది భారతదేశంలోనే మొదటి మానవ హక్కుల ఉద్యమం. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక కుట్రల వలన అవి ఆచరణ సాధ్యం కానప్పటికీ నేటి రిజర్వేషన్ వ్యవస్థకు మూలమైనవి. 1927లో అంబేద్కర్ బహిష్కృత భారత్ అనే పత్రికలో తిలక్ అంటరానివాడిగా పుట్టి ఉంటే స్వరాజ్యం నా జన్మ హక్కు అనేవాడు కాదు, అస్పృశ్యతా నివారణ నా ధ్యేయం, నా జన్మ హక్కు అని నినదించేవాడని రాశారు. అంబేద్కర్ రాకతో అణచివేతపై దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయస్థాయికి విస్తరించాయి. అవి బోధించు సమీకరించు, పోరాడు అనే నినాదాలతో అందరిని సంఘటితం చేశాయి. అస్పృశ్యత, అంటరానితనం వంటి సమస్యల పరిష్కారంలో గాంధీతో అంబేద్కర్ విభేదించారు. అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడనిదే వారి సమస్యలకు పరిష్కారం దొరకదని భావించారు. అందుకే వీరికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను పొందుపరిచారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించారు. మన దేశ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రాశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి 'భారత రాజ్యాంగ పిత'గా వెలు గొందాడు. పీడనకు గురైన వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్స్ కల్పించాడు. అగ్రకులాల కుట్రలు ఛేదించి అందరికీ ఓటు హక్కును కల్పించి, రాజకీయ సమానత్వం సాధించాడు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడారు ఆయన అన్ని వర్గాల ప్రజల సమస్యలకు సబబైన పరిష్కారం చూపారు జీవిత చరమాంకంలో అంబేద్కర్ నా పుట్టుక నా చేతిలో లేదు కానీ, నా చావు నా చేతిలో ఉంది అని ప్రకటించి హిందూ కూడిన బౌద్ధాన్ని స్వీకరించారు. 1956 డిసెంబర్ మతాన్ని వీడి మానవీయ విలువలతో 6న తుది శ్వాస విడిచారు.

### నేడే మెగా తల్లిదండ్రులు మరియు

# ఉపాధ్యాయుల సమావేశం

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 06 సూర్య న్యూస్** మెగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశాన్ని మండలంలోని ప్రతి పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారులు సీ.సావిత్రమ్మ, కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మెగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తుందన్నారు. కనుక విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ హాజరై, విద్యార్థుల సర్వతోన్నతి కి, మరియు పాఠశాల అభివృద్ధికి సహకరించి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో పూర్వపు విద్యార్థులు కూడా పాల్గొని తమ అభివృద్ధికి తోడ్పడిన పాఠశాల రుణం తీసుకోవాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కచ్చితంగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలన్నారు.

# త్రాగునీరు లేక అల్లాడుతున్న కలపటం గ్రామ దళితులు..!

### పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు..!...ఆగ్రహం చెందుతున్న దళితులు..!

**మచిలీపట్నం డిసెంబర్ 06 సూర్య న్యూస్ :**ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న నేటికీ త్రాగునీరు లేక అల్లాడుతున్న గ్రామాలు ఉన్నాయి. అంటే నమ్మలేకపోతున్నారు కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం గూడూరు మండలం కలపటం గ్రామ దళితులు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటూ సంవత్సరాల తరబడి కాలం గడుపుతున్నారు. ఒక ప్రక్కన ప్రభుత్వాలు మారుతున్న మరో పక్కన పాలకులు మారుతున్న దళితుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవటం లేదు దళితుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ప్రజా ప్రతినిధులు ఉపన్యాసాలను ఓదరగొడుతూ ఉంటున్నారు. కానీ స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ త్రాగునీటి సమస్య దళితులను పట్టిపీడిస్తూనే ఉంటుంది. ఎన్నికలు వచ్చిన సమయంలో దళితుల సంక్షేమానికి మేము కృషి చేస్తామని ఎన్నో సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇవ్వడం గెలిచిన తర్వాత ఇచ్చిన హామీని మరవటం నేతలకు అలవాటుగా మారుతుంది. అలానే కలపటం గ్రామ దళితులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తామని ఎన్నికల వచ్చిన ప్రతిసారి నేతల హామీ ఇవ్వడం తరువాత ఇచ్చిన మాట మరవడం జరుగు





తూనే వస్తుంది. కానీ త్రాగునీటి సమస్య మాత్రం పరిష్కరించబడటలేదు కలపటం దళితులు గ్రామానికి వచ్చిన ప్రతి ప్రజా ప్రతినిధికి అధికారులకు వారు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను తెలపడం జరుగుతూనే వస్తుంది. కానీ దళితుల త్రాగునీటి సమస్య పరిష్కారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే విధముగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం అన్ని గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించి ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి అధికారులు గ్రామాలకు రాబోతున్నారు. కానీ కలపటం గ్రామ దళితులు గ్రామసభలో త్రాగునీటి సమస్యను ప్రస్తావించి అధికారులను ప్రశ్నించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం..

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా...

## అంబేద్కర్ 68వర్ధంతి వేడుకలు

**పులివెందుల డిసెంబర్ 06 సూర్య న్యూస్:** రాజ్యాంగ పరిరక్షణ నేడు ప్రతి భారతీయుని కర్తవ్యమని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధృవ కుమార్



రెడ్డి, పులివెందుల మండల అద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో స్వర్గీయ అంబేద్కర్ 68 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధృవకుమార్ రెడ్డి ,అనిల్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభ కు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. తాను స్వయంగా శారదా కబీర్ అనే బ్రాహ్మణ స్త్రీని రెండవ వివాహం చేసుకొని కులాంతర వివాహాలను ప్రోత్సహించారు.అంబేద్కర్ అందరి వాడు.కానీ కొందరు ఆయనను కొందరి వాడుగా చిత్రీకరించి ఆయన ప్రతిష్టను తగ్గించడం శోచనీయం.ప్రజాస్వామ్యం,లౌకిక వాదం,సామ్యవాదం, గణతంత్ర రాజ్యం అనే నాలుగుస్థంబాలమీద,స్వేచ్ఛ,సమానత్వం,న్యాయం,సౌభ్రాతృత్వం అనే నాలుగు దూలాల మీద భారత రాజ్యాంగ సౌదాన్ని అంబేద్కర్ నిర్మించారు.ఈ సౌధాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుని మీద వుందనీ ధృవకుమార్ రెడ్డి అన్నారు.వర్ధంతి కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి, ప్రసాద్ యాదవ్ , సాయికుమార్ వినోద్ కుమార్ రెడ్డి, రాజారెడ్డి,దీక్షిత్ రెడ్డి, తదితరులున్నారు.

## రారండోయ్... బడివైపు...!

**వినుప్తంగా తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం**

**పాఠశాలలో స్నేహపూర్వక వాతావరణానికి కృషి**

**ఉమ్మడి జిల్లాలో నేడు నిర్వహణకు ఏర్పాటు**

**నంద్యాల డిసెంబర్ 06 సూర్య న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నేడు తల్లిదండ్రుల మెగా సమావేశం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.ఈ వేడుకను ఘనంగా నిర్వహించేలా



నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లా విద్యాధికారులకు ఇదివరకే ఆదేశాలు వచ్చాయి.సమగ్ర శిక్ష ఎంఈఓ ల పర్యవేక్షణల లో ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు ఆత్మీయంగా ఆహ్వానించి వారి సూచనలు తీసుకోవాలి. దీంతోపాటు విద్యార్థులకు ప్రగతి కార్డులను అందిస్తారు. విద్యా ప్రమాణాలు మెరుగుకై అవసరమైన సూచనలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మినిట్ టు మినిట్ మెగా పేరెంట్ టీచర్ అనే వెబ్సైట్లో ఉపాధ్యాయులు కార్యక్రమ చిత్రాలను పొందుపరచనున్నారు. సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, ఎంఈఓ లు కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. సమావేశంలోనే విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేస్తారు. ఈ కార్డులలో విద్యార్థుల మార్కులు హాజరు వివరాలతో పాటు ఆటలు సాంస్కృతిక రంగాల్లో కనబరిచిన ప్రతిభ ఆరోగ్యపరంగా ఎత్తు బరువు వంటివి వివరాలు పొంద పరుస్తారు. పిల్లల ఇళ్ల వద్ద సెల్ ఫోన్లు ట్యాబులు ఎక్కువ వినియోగించకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు.

**తల్లిదండ్రులకు ఆటల పోటీలు..** తల్లిదండ్రుల కమిటీ సమావేశాల నిర్వహణ కొత్త కానప్పటికీ ఈసారి ప్రత్యేకతలు ప్రభుత్వం జోడించింది. ఈ సందర్భంగా తల్లులకు రంగోలి, తండ్రులకు టగ్ ఫర్ వార్, పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నారు. ప్రజా ప్రతినిధులు పూర్వపు విద్యార్థులను సైతం వేడుకకులకు ఆహ్వానించి. వారి సలహాలు సూచనలు తీసుకుంటారు. గత పాలనలో విద్యాశాఖ నిర్వీరమైనది. ఉపాధ్యాయులకు విద్యార్థి తల్లిదండ్రులకు మధ్య సమన్వయం లోపించి ఆంగ్ల మద్యమ బోధన, విలీనం పేరుతో అనేక మార్పులు చేయడంతో విద్యార్థుల సైతం బడులకు వచ్చేందుకు ఆనాశక్తి చూపేవారు. ఫలితంగా విద్యా ప్రమాణాలు దిగజారాయి. ఇటీవల అధికారంలోకి వచ్చినప్పుడు ప్రభుత్వం పాఠశాలకు పూర్వవైభవం తెచ్చేందుకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో స్నేహపూర్వక వాతావరణం నిల్పొందినందుకు కూటమి ప్రభుత్వం వినీత కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను ఓ వేదికపైకి తెచ్చి మెగా సమావేశ నిర్వహిస్తున్నారు. విద్యాపరమైన అంశాలను చర్చించడంతోపాటు ఆటపాటలు సహపంక్తి భోజనాలు, పిల్లలు ప్రగతి నివేదికలు అందజేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేడుకను అట్టహాసంగా నిర్వహించేందుకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో సమగ్ర శిక్ష అభినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

### పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ


## ముందుకు రావాలి

**- ఎంఈఓ లు సత్యనారాయణ, జగన్నాథం**

**తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి తరలిరావాలని సూచన**

**- ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్**

**హొళగుంద డిసెంబర్ 06 సూర్య న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని ఎంఈఓ -1,2లు జగన్నాథం,



సత్యనారాయణలు మరియు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ సూచించారు. ఈ సంద ర్భంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే తల్లి దండ్రుల ఉపాధ్యాయుల (పీటిఎమ్) సమావేశానికి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు,మరియు పూర్వ విద్యార్థులు తదితరులు ముందుకు వచ్చి , ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి సైతం హాజరవుతారని అందుకుగాను మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కూడా హాజరై పాఠశాల అభివృద్ధి కోసం సలహా సూచనలతో పాటు, విరాళాలు సైతం అందించాలని, దీని ద్వారానే పాఠశాల అభివృద్ధి సాధ్యమని వారు సూచించారు. అంతేకాకుండా పాఠశాలలో నెలకొన్న సమస్యలు సైతం అందరికీ తెలుస్తాయని దీనివల్ల మునుముందు తాము తీసుకోవలసిన చర్యలు సైతం బహిర్గతమవుతాయని, అందుకే ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరై తమ వంతుగా అభివృద్ధికి అడుగులు వేయాలని వారు ప్రజలను ప్రజాప్రతినిధులను పాఠశాల పూర్వ విద్యార్థులను ఆహ్వానం పలికారు.

# బాలల ఆరోగ్యం కార్డులలో భద్రం

**నంద్యాల డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** చిన్నారులు విద్యార్థులు ఆరోగ్యం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించింది ప్రస్తుతం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి వివరాలు నమోదు చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం అయ్యాంలో రాష్ట్రీయ బాల స్వాస్య కార్యక్రమంలో భాగంగా అప్పట్లో విద్యార్థులను పరీక్షించి హెల్త్ కార్డులు అందజేసేవారు ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం ఆ ప్రక్రియను పక్కన పెట్టేసింది ప్రస్తుతం కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్నారుల ఆరోగ్య సమాచారంపై దృష్టి సాధించింది ఈ మేరకు జిల్లాలోని సుమారు మూడు లక్షల మంది బాలల ఆరోగ్య వివరాలను సేకరించి హెల్త్ కార్డులు జారీ చేయనున్నారు.

**నమోదు:-** విద్యార్థుల ఎత్తు బరువు, ఛాతీ కొలతలు, జ్వరం వారం రోజులకు మించి ఉంటుందా, దగ్గు రెండు వారాలగా ఉంటుందా, తరచు తలనొప్పి వస్తుందా, గొంతు సంబంధిత వ్యాధులు ఏమైనా ఉన్నాయా, కామెర్లు, మెదవపు, పాదాల వాపు, శిరస్సు పరిమాణం రక్తపోటు ,రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, చూపు, వినికిడి తదితర ఆరోగ్య సమస్యలపై తెలుసుకొని నమోదు చేస్తారు.ఆరు నెలల శిశువు నుంచి పదో తరగతి చదివి విద్యార్థుల వరకు అందరికీ పరీక్షలు చేసి



వివరాలు సేకరిస్తారు ఈ సమాచారాన్ని విద్యార్థి పేరిట హెల్త్ కార్డు లో పొందపరిచి ఐదేళ్లపాటు పర్యవేక్షిస్తారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని స్కూల్లో ఎంపిక చేశారు. శ్రీశైలం నియోజకవర్గం నుంచి మహానది మండలం ఎం. తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల ఎంపిక చేయబడింది. వీరికి హెల్త్ కార్డులను నేడు పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేస్తాయి అవకాశం ఉంది. అనంతరం జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఈ ప్రక్రియ విస్తరిస్తామని అధికారులు చెబుతున్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు కార్యక్రమం కొనసాగుతుంది. విద్యార్థుల్లో పుట్టుకతో వచ్చిన లోపాలే కాకుండా ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి ప్రభుత్వం ఖర్చుతోనే చికిత్స చేయిస్తామని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భగవాన్ దాస్ తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత ఘనంగా నివాళి

**రాయదుర్గం డిసెంబర్ 06 సూర్య న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ కు 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికిఘనంగానివాళులర్పించినరాయదుర్గం



ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు,జిల్లా ఎస్సి కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేష్ ఇండియన్ గ్యాస్ కృష్ణ,ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బిటిపి చిన్నకృష్ణ,టౌన్ ఆనంద్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, గుమ్మగట్ట ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర, దళిత నేత ప్రభుదాస్ మద్దనప్ప, రైటర్ రామంజి,రమేష్,మంజునాథ్,సర్పంచ్ వన్నూరుస్వామి, రామకృష్ణ, లోకేశ్, టీడీపీ నాయకులుకార్యకర్తలు,దళిత సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

### పెరవలిలో ఘనంగా ముగిసిన

## తితిదే ధార్మిక కార్యక్రమాలు







**మద్దికెరడిసెంబర్ 06సూర్య న్యూస్** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మద్దికెర మండలం, పెరవలి లోని శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. మూడు రోజులపాటు డాక్టర్ ఎస్. దేవి దయానంద సింగ్ చే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి రబ్బా వీరయ్య, ప్రధానార్చకులు కొమండూరి రంగనాథా చార్యులు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.కోదండరాం, మాజీ సర్పంచ్ వెంకట రామవర్మ, మాజీ చైర్మన్ పుల్లారెడ్డి, దస్తగిరి గౌడ్, గ్రామ సర్పంచ్ కారుమంచి మల్లిఖార్జున, పారా రామచంద్ర ప్రసాద్, పురుషోత్తమ చౌదరి, ధర్మ ప్రసార ప్రముఖ్ డి. హనుమంతరావు రామలింగారెడ్డి, సీతారామి రెడ్డితో పాటు స్థానిక మహిళా భక్త బృందం సభ్యులు, భాగవత సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమిద్దాం:రాయలసీమ శకుంతల**

**కర్నూలు డిసెంబర్ 06 సూర్యన్యూస్** అంబేద్కర్ ఆశయాలను కొనసాస్తూ రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమిద్దాం అని రాయలసీమ మహిళ సంఘ్ అధ్యక్షురాలు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ శకుంతల పిలుపునిచ్చారూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక అశోక్ నగర్ లో రాయలసీమ మహిళ సంఘ్ అద్వర్యంలో నడపబడుచున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ శకుంతల మాట్లాడుతూ అంబేద్కర్ గారు భావితరాలకు దిశా,నిర్దేశ ఉద్దేశించి మహనీయుడు,రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై





ప్రతిజ్ఞ తీసుకుని ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంబేద్కర్ ముఖ చిత్రాన్ని భారతీయ కరెన్సీ నోట్ల పై ముద్రించాలని ప్రతిపాదన తీసుకు రావాలని కోరుతున్నామని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను భారత దేశం కు తెచ్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను విస్మరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ , కేర్ టెకేర్ లతశ్రీ..నిరాశ్రయ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్

## 68వ వర్ధంతి వేడుకలు

**ఆలూరు డిసెంబర్ 06సూర్య న్యూస్ :** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు 68 వ అంబేద్కర్ వర్ధింతి సందర్బంగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో అంబేద్కర్



విగ్రహం కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచమేధావి, అంట రానితనం, కుల వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలందరు ఈరోజు అన్నదమ్ములగా కలిసి మెలసి ఉన్నారంటే అంబేదుర్ ఇచ్చిన రాజ్యాంగం ద్వారా అని తెలిపారు. అలాగే అంబేదుర్ తన కొడుకులను పోగొట్టుకొని మనకు ఓటు హక్కును కల్పించారని తెలిపారు. ఇలా ఆయన ఎన్నో మనకు అందించిన మహానుభావుడు మన అంబేద్కర్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎంపీపీ తనయుడు జట్టప్ప గారి వీరేష్, వైఎస్ఆర్సిపి కో కన్వీనర్ అరికేర వీరేష్, నాగేంద్ర, ఎల్లప్ప మల్లయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై...

# కేసు నమోదు:సిఐ.సతీష్ కుమార్

**మణుగూరు డిసెంబర్ 06 సూర్య న్యూస్:** విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ సతీష్ కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో గత మూడు రోజుల క్రితం రాత్రిపూట పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రంజిత్, బ్లూటూత్ కానిస్టేబుల్ వీర, టిఎస్ఎస్పి సిబ్బంది పూల మార్కెట్ సెంటర్ లో వాహనాల తనిఖీ చేయుచుండగా మణుగూరు ప్రాంతానికి చెందిన ఒక ఐదుగురు వ్యక్తులు బాగా మద్యం సేవించి పోలీసులను దుర్భాషలాడుతూ.. విధులకు ఆటంకం కలిగించి దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. ఆ వ్యక్తులపై ఎస్ఐ రంజిత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గురువారం రాత్రి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. కొరివి చంద్రశేఖర్, తక్యం గోపీచంద్, ముక్కర సాయి కుమార్, చిటికెన రామకృష్ణ,



నువ్వుల వంశీ లను వ్యక్తులు మణుగూరు ప్రాంతానికి చెందినవారన్నారు. పోలీస్ సిబ్బంది పై, ప్రభుత్వ అధికారులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన దాడి చేసిన వారి విధులకు ఆటంకపరిచిన కొత్త క్రిమినల్ చట్టాల ప్రకారం తీవ్రమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రిపూట పోలీసు వారు మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ప్రతిరోజు వివిధ ప్రాంతాలలో రాత్రిపూట వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా సమాజంలో ప్రతిరోజు పెరిగిపోతున్న గంజాయి, ఇతర మాదకరవ్యాల వినియోగం రవాణా మీద ప్రత్యేక దృష్టి సారించి రాత్రిపూట విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రజల రక్షణ కొరకు పోలీసు వారికి సహకరించాలని సిఐ సతీష్ కుమార్ కోరారు.

## వివాహ బంధం నిండు నూరేళ్లు బంధం-బండి కిష్టప్ప

**రాయదుర్గం డిసెంబర్0 6 సూర్య న్యూస్** వివాహం అన్ని విషయంలో ఘనమైనది నూరేళ్ల బంధం అని వాల్మీకి సేవా సంఘం తాలూకా కార్యదర్శి బండి కిష్టప్ప అభిప్రాయపడ్డారు.



సంతోషాలతో సాగాలని శుక్రవారం రాయదుర్గం సత్య సాయి జిల్లా గోరంట్ల సీఐ బోయ శేఖర్ దంపతులతో కలిసి ఉరవకొండ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రుద్రయ్య -కళావతి నూతన దంపతులను ఆశీర్వదించారు.నూరేళ్ల బంధంతో సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. వివాహ బంధం రాబోవు తరాలకు ఆదర్శం కావాలన్నారు. నూతన జీవన ప్రయాణంలో ఎలాంటి మనస్పర్థలు లేకుండా మీ వివాహ బంధం సౌఖ్యంగా ఉండాలని సుఖంగా ఉండాలని ఆయన వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, దివాకర్, రాముడు తదితరులు ఉన్నారు.

### ఆహార కల్తీ నియంత్రణ చట్టాలపై అవగాహన

## పెంపొందించుకోవాలి- నాదల్

**రాయదుర్గం డిసెంబర్ 06 సూర్య న్యూస్** ఆహార కల్తి నివారణతోనే ఆరోగ్యం ప్రస్తుత ఆధునిక యుగంలో కల్తీ నివారించడంలో సామాజికంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా



వహించాలని సామాజిక కార్యకర్త నాదల్ అభిప్రాయపడ్డారు.నాణ్యమైన ఆహారాల వినియోగఅతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. వినియోగదారులకు చట్టాలపై అవగాహన పూర్తిస్థాయిలో లేకపోవడం వలన అనార్థాలకు గుర్తించలేక పోతున్నారన్నారు. ఆహార కల్తీ పై ప్రజల్లో అవగాహన అవసరమని మేధావులు, మేధావులు నిరక్షరాశులకు పెంపొందించేలా బాధ్యత ఉందన్నారు. సురక్షితమైన ఆరోగ్యకరమైన ఆహారం కోసం కల్తీ నియంత్రణ అనేక అంశాలపై మధ్యలో విస్తృతమైన చర్చ జరగాలన్నారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యల్లో కల్తీ ప్రమాదకరమైందన్నారు.ఆహార కల్తీ అనేది అనేక సమస్యలకు దారితీస్తుందని. పాల నుండి పప్పుదినుసులు,మాంసం,నీరు, నూనె మొదలైన ఆహార పదార్థాలన్నీ కల్తీ అవుతుంది అన్నారు.చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల వాటి వల్లనే కలిగే నష్టాలను గుర్తించవచ్చు అన్నారు.ఆహార పదార్థాలలోనూ పంటలకు వేసే మందులో కృత్రిమ రసాయనాలు, రంగులు వాడటం వలన క్యాన్సర్, జీర్ణకోశ వ్యాధులతో పాటు ప్రమాదకరమైన వ్యాధుల బారిన వాడే అవకాశం ఉందన్నారు.వినియోగదారులు తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలు అవసరమైన వస్తువులను కొనడం. కొనే వస్తువుల గురించి పూర్తి సమాచారం సేకరించి, మోసపూరితమైన ప్రకటన పట్ల ప్రమాదంగా ఉందన్నారు. కొన్ని రకాల వస్తువుల విషయంలో గ్యారెంటీ, వారంటీ కార్డును షాపు యజమాని సంతకం, ముద్ర సలహాలు తీసుకోవాలన్నారు.

## రాజ్యాంగ నిర్మాత ఘనంగా నివాళి

**రాయదుర్గం డిసెంబర్ 06 సూర్య న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ కు 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించిన



రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు,జిల్లా ఎస్సి కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేష్ ఇండియన్ గ్యాస్ కృష్ణ,ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బిటిపి చిన్నకృష్ణ,టౌన్ ఆనంద్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, గుమ్మగట్ట ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర, దళిత నేత ప్రభుదాస్ మద్దనప్ప, రైటర్ రామంజి,రమేష్,మంజునాథ్,సర్పంచ్ వన్నూరుస్వామి,రామకృష్ణ,లోకేశ్, టీడీపీ నాయకులుకార్యకర్తలు,దళిత సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ప్రభుత్వ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**జగ్గయ్యపేట డిసెంబర్ 06 సూర్య న్యూస్** పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ బాలుర గురుకులపాఠశాలను నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణ శుక్రవారం.ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థులతో మాట్లాడి సదుపాయాల గురించి తెలుసుకున్నారు. తరగతి గదులను మరియు వసతి గదులను, బాత్రూంలను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి ఆల్పాహారంను తిన్నారు.పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట రెవిన్యూ ఇన్స్పెక్టర్,వీఆర్వోలు పాల్గొన్నారు.

## భావితరాలకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ అంబేద్కర్

### ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట డిసెంబర్ 06 సూర్య న్యూస్** భావితరరాలకు డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.భారత రాజ్యాంగ




నిర్మాత డా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని సత్యనారాయణపురం సాయిబాబా గుడి సెంటర్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా ,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా,సంఘసంస్కర్తగా ,న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గాంచిన మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎనలేని సేవలందించారని అన్నారు బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శ ప్రాయుడు అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారన్నారు.సమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు.ఆయన చూపిన బాటలో నిరంతరంగా ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

### బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన...

## మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబరు 06 సూర్య న్యూస్** బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు . డా.బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాం గాన్ని రచించిన అపార మేధావి, విద్యావంతులు అని, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ త్యాగానికి, కృషికి, , నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, నిదర్శనం అని కలెక్టర్ కొనియాడారు.. దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమ పద్ధతిలో





నడుస్తున్నాయంటే దానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయం అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా కు విశేష స్పందన

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 06 సూర్య న్యూస్:** నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యం లో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు ప్రభుత్వ




జూనియర్ కళాశాల ఆలూరు నందు జాబ్ మేళా నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ మేళా నందు నవభారత్ ఫర్టిలైజర్స్, అమర్ రాజా గ్రూప్స్ ,ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 48 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. వీరిలో 23 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరు ప్రిన్సిపల్ వి రమాదేవి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎల్ ఆనంద్ రాజ్ కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వీరేష్, ప్లేసెమెంట్ ఎక్జిక్యూటివ్ సాయి తేజ, కృష్ణ, ప్రభుత్వ లలిత తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి

## మౌనం పాటించిన శ్లోక స్కూల్


**కుక్కునూరు డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి కరస్పాండెంట్స్ మాదినేని శ్రీనివాసరావు,పిచ్చుక



మనోజ్ పూలమాలలు వేసి ఆ మహానీయుడికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, ఆయన గొప్ప రాజ్యాంగ నిర్మాత అని, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, మనమందరం నీతి నిజాయితీలతో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని అంబేద్కర్ జీవితమే ఒక గొప్ప నిదర్శనమని ఆయన అడుగుజాడల నడుచుకోవాలని, విద్యార్థులకు కలస్పాండెంట్స్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్లోక స్కూల్ యజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**పాడేరు డిసెంబర్ 06 సూర్య న్యూస్:** పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని



వేడుకలను నిర్వహించారు.ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్'వనము .చిట్టి అబ్బాయి , కళాశాల సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూయువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, అంబేద్కర్ రాసిన గ్రంథాలను ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవాలని , విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆక్యుఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రమేష్ బాబు, జి గౌరీ శంకర్రావు , వి శంకర్రావు, అచ్యుత్, ఇవి జయలక్ష్మి , మణికుమార్, సుమిత్ర,కె. నిర్మల,మత్స్యరాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఆర్‌డి పోలు పెంచుదాం

### : జి సి సి బలోపేతం చేద్దాం

### డ్వాక్రా మహిళలతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**పాడేరు డిసెంబర్ 06సూర్య న్యూస్:** జిల్లా లో ఏజెన్సీ పర్యటనలో భాగంగా శుక్రవారం మొదటి సారి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాడేరు విచ్చేశారు. ముందుగా అమ్మవారి ఘాట్ లో కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు.అమ్మవారి పాదాలలో ఉత్తరాంధ్ర జిల్లాల ఆరడదైవం మొదకొండమ్మ అమ్మ వారికి దర్శించుకున్నారు. ప్రతేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అక్కడ నుండి మినుములు గ్రామంలో చేరుకోగా డ్వాక్రా మహిళలు ఘన స్వాగతం పలికారు. అక్కడ మహిళలతో ముఖముఖీ తో మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు పలు






సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. కాగా మంత్రి స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డి ఆర్ డి పోల ద్వారా ప్రజలకు నిత్యావసర సరకులు సకాలంలో అందుతునయ్య...? లేదా..? అని అడిగి తెలుసుకున్నారు. సకాలంలో అందుతున్నాయని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ నుండి పాడేరు చేరుకొని సంద్రుపుట్ట్ లో డ్వాక్రా ద్వారా నడుపబడుతున్న డి ఆర్ డి పోను సందర్శించారు. స్టాక్ నీ క్షుణంగా పరిశీలించారు. డి ఆర్ డి పో నిర్వాహకులతో ముచ్చటించారు. గిరిజన మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో నడుప బడుతున్న అడ్డకుల విస్తరాకుల తయారీ కేంద్రాన్ని బలోపేతం చేయాలని మహిళ సమాఖ్య సంఘా నేతలు కోరగా వాటిని మార్కెట్ సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.అలాగే గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో త్వరలో డ్వాక్రా సంఘాల ద్వారా డి ఆర్ డి పో లా నిర్వహణకు డి ఆర్ డి పోలు పెంచుదాం జి సి సి బలోపేతం చేద్దామని, అన్నారు. గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజనులు పండిస్తున్న సరకులు, సేకరిస్తున్న అటవీ ఉత్పత్తుల ను నేరుగా జి సి సి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. అక్కడ నుండి నేరుగా పి ఎం ఆర్ సి భవనానికి చేరుకొన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నేతలు గిడ్డి . ఈశ్వరి,వంపూరి. గంగులయ్య, కురుస.ఉమామహేశ్వరరావు, కూడా కృష్ణ రావు, బొర్రా. నాగరాజు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు నివాళులు అర్పించిన

## దండోర నాయకులు,కూటమి నాయకులు


**సోమందేపల్లి డిసెంబరు 06 సూర్య న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని దండోరా నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దండోర నాయకులు, స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్ లోడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దండోరా నాయకులు,కూటమి నాయకులు, మాట్లాడుతూ సామాజిక విప్లవ దార్శనికుడు భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని ప్రతి ఒక్కరూ డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త నరసింహమూర్తి, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప,దండోరా నాయకుల సూర్యనారాయణ, నాగేశ్వరావు, మాగచెరువు సర్పంచ్ నరసింహులు, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గంగాధర్, ఆంజనేయులు, అంజనప్ప, నరసప్ప,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



### డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన

## మాజీ మంత్రి వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

**సోమందేపల్లి డిసెంబరు 06 సూర్య న్యూస్** భారతదేశానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఇచ్చి మహనీయుడయ్యాడని,అటువంటి దేశ నాయకుడు, అలాంటి మహానుభావునికి,ఇవే మా నివాళి అని అన్న మాజీ మంత్రి వైసీపీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సర్కిల్ లో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి జరిపారు వైసిపి శ్రేణులు,ఈ సందర్భంగ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు పెనుకోండ నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ మంత్రి ఉషశ్రీ,ఇందులో భాగంగ భారత రాజ్యాంగం రచించి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల వారికి దేవుడయ్యాడని, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి అభినవ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గ జగన్ నిలిచాడన్నారు,నేడు కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజలలో వ్యతిరేకత మొదలైందని,స్థానిక మంత్రి సవితమ్మ ఇటు వైపు మంత్రాలు వల్లిస్తుంటే,ఆమే భర్త శవాలు దొరకవు,శాల్తీలు లేచిపోతాయని ప్రజలకు వార్నింగ్ లు ఇస్తున్నాడని,యువతకు గంజాయి, మందు అలవాటు అయ్యేలా కూటమి నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమాకాంత్ రెడ్డి,మండల కన్వీనర్ గజేంద్ర,సర్పంచ్ భర్త నరసిం హమూర్తి,నాగినాయని చెరువు సర్పంచు అంజినాయక్, చల్లాపల్లి ఈశ్వర్, రంగేపల్లి మూర్తి, జెడ్పిటిసి అశోక్,పట్టణ అద్యక్షుడు గోవిందమ్మగారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు మంజు,వైస్ ఎంపిపి వెంకట నారాయణ రెడ్డి, గుడురు రమేష్,బండా శివా, లాలేపల్లిరవీ,మహేష్తదితరులు పాల్గోన్నారు.



# మీకోసంకు 94 అర్జీలు

**పాడేరు డిసెంబరు 06 సూర్య న్యూస్:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 94 అర్జీలు అందాయి.



జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ పద్మలత వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీ పత్రాలను సంబంధిత శాఖాధి పతులకు అందించి సమస్యలు పరిష్కారాని సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగు నీటి సమస్యలు, రహదారులు, అటవీ హాక్కు పత్రాలు మంజూరు ఉపాధి అవకాశాలు, గృహ నిర్మాణాలు మంజూరు, నిర్మాణాలు పూర్తి చేసిన ఇళ్లకు బిల్లులు తదితర సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. హుకుంపేట మండలం తడిగిరి సర్పంచ్ పి.రంజిత్ కుమార్ ఉక్కురళ్ళ గ్రామం నుండి పొదిలి గ్రామం వరకు బి.టి. రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేసారు. హుకుంపేట మండలం పట్టం పంచాయతీ శిరస వలస జంక్షన్ నుండి అమరన గిరి గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కిల్లో బేసు దరఖాస్తును సమర్పించారు. పెదబయలు మండలం కిముడు పల్లి పంచాయతీ సావిడి మామిడి రోడ్డు పనలు నిలిచిపోయాయని రోడ్డు పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేయాలని కె. కామేశ్వరరావు ఫిర్యాదు చేసారు. పాడేరు మండలం బరిసింగి గ్రామం నుండి గొట్టిపల్లి మీదగా డోకులూరుకు నిర్మించాలని బరిసింగి గ్రామస్తుడు కె. అప్పారావు రోడ్డు అర్జీపత్రాన్ని అందజేసారు. జి.కె. వీధి మండలం దారకొండ పంచాయతీ ములసల వీధి గ్రామస్తులు ఎస్. రాంబాబు, బి. సతీష్ దొర, డుంబ్రిగుడ మండలం సొవ్వ గ్రమానికి చెందిన బాబాబిందు ఆర్ ఓ ఎఫ్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పాడేరు మండలం డోకులూరు పంచాయతీ మస్సి పుట్టు గ్రామానికి తాగునీటి పథకం మంజూరు చేయాలని ఎం.కామేశ్వరరావు, ఎస్. కొండబాబు వినతి పత్రం సమర్పించారు. హుకుంపేట మండలం మట్టుజోరు పంచాయతీ కుంతుర్లు గ్రామానికి చెందిన పాంగి లక్కి ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు జి. దేవిడ్ రాజు, కె. వేణు గోపాల్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, డిపి ఓ బి. లవరాజు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమ లత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, సిపిఓ, ఎస్. ఎస్. ఆర్.కె. పట్నాయక్, పశు సంవర్ధక శాఖ డి. డి. నరసింహులు, ఎస్. ఎం. ఐ డి. ఇ. నాగేశ్వరరావు, ఎల్.డి. ఎం. మాతు నాయుడు, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలు కారణం.. గత ప్రభుత్వం చేసిన తప్పిదమే..!

**రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 06 సూర్య న్యూస్** భూ తగాదాలు కారణం గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రజలు నరకయాతన పడ్డారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ





జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామంలో రెవెన్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, రైతులు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారంకు ఈ రెవెన్యూ సదస్సులు పెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా భూ సమస్యలు పరిష్కారం సులభం అవుతాయన్నారు. దీన్ని ప్రజలు రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కూడా మంజూరు అవుతాయని తెలిపారు.

# ఎండోమెంట్ భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట డిసెంబర్06 సూర్య న్యూస్ :** ఎండోమెంట్ భూముల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.



జగ్గయ్యపేట మండలం,తక్కెళ్ళపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, భూములు, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ మరియు విపత్తుల నిర్వహణ అధికారి ఆర్పి సిసోడియా,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా తో కలిసి తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎండోమెంట్ భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.కొన్ని సర్వే నెంబర్లు పొరపాటుగా ఎండోమెంట్ భూములు లో చేరినట్లు స్థానికులు తెలుపుతున్నారన్నారు. దీనిపై సమగ్ర రికార్డుల పరిశీలన అధికారులు చేస్తున్నట్లు తెలిపారు. పొరపాటు జరిగితే వాటిని తొలగించేందుకు దేవాలయ శాఖ రెవెన్యూ కోర్టు తీర్పులు పరిశీలించి సరి చేయడం జరుగుతుందన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూటమి ప్రభుత్వం రద్దు చేసిన విషయాన్ని తెలియజేశారు. లింకు డాక్యుమెంట్ల ఆధారంగా ఆ భూములు ఎంతకాలం నుండి ఎంత విస్తీర్ణంలో కలిగి ఉన్నాయి అన్న విషయం స్పష్టమవుతుందన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు.ప్రజలు ఏ మంచి కోరుకుని ఆశీర్వదించారో, దానిని నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి కసుకుర్తి శ్రీనివాసరావు,కొఠారు సత్యనారాయణ ప్రసాద్, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కానూరి కిషోర్ , కళ్యాణం సూర్యప్రకాశ్ మరియు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ నేతకు నివాళి

**రాయదుర్గం డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ శాసనాలతో సాధించేందుకు కృషిచేసిన భారత రాజ్యాంగ నేత డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ కు ఘనంగా నివాళి అర్పించిన రాయదుర్గం ప్రభుత్వ కేటీఎస్ ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు, శుక్రవారం పట్టణంలోనే అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు జి బాబు మాట్లాడుతూ, కటిక చీకటిలో పేదరికం అనుభవించి భారత దేశ ఔన్నత్యాన్ని ప్రగతిని ప్రజాస్వామాన్ని రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ చరిత్రలోనే పేరుపొందిన భారతదేశ ఔలియాత్యానికి కృషి చేశాడు అన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు దొడ్డ నాగప్ప కోదండరాములు దేవదాసు డా కొంక మల్లికార్జున వినోద్ కుమార్ ప్రశాంత్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట మీద నిలబడనీ కూటమి ప్రభుత్వం

**పెరిగిన విద్యుత్ ఛార్జీలతో ప్రజలు అంధకారంలోకి రాష్ట్రం**

**9,412 కోట్ల ట్రూ అప్ విద్యుత్ భారాన్ని కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి...ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 06 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా, నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు పట్టణంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులైన ప్రజలపై 9,412 కోట్ల ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆలూరు కాంగ్రెస్ కమిటీ తరపున డిమాండ్ చూస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇప్పటికే విధించిన 6,029 కోట్ల ట్రూ అప్ చార్జీలు డిసెంబర్ ఒకటినుంచిప్రారంభమయ్యాయని,మళ్లీ సామాన్య ప్రజలపై భారం వేయడం దారుణం, కనీసం పబ్లిక్ హియరింగ్ కూడా నిర్వహించకుండా ఏకపక్షంగా ట్రూ అప్ విధించడం అన్యాయం అన్నారు. చట్ట విరుద్ధం, పారదర్శకత గురించి వినియోగదారుల ప్రయోజనాలు కాపాడుతామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ పోకడలకు స్వస్తి పలకాలన్నారు. ఎన్నికలలో కూటమి నాయకులు ఇచ్చిన హామీలను తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచభోమని వాగ్దానం చేసిన కూటమి, ప్రభుత్వం ఏర్పడగానే గద్దెనెక్కాక మాట నిలబట్టుకోలేదు. ఎప్పుడూ వాడిన కరెంటుకుప్పుడు అతను డబ్బులు చెల్లించాలన్న ట్రూ అప్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆలూరు తహసీల్దారు కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంబలబీడు లక్ష్మన్న, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రామాంజనేయులు, హత్తేబేల్గల్ ఖాదర్, ఎమ్మార్పీఎస్ నాయకులు గూల్యం యల్లప్ప, బాపురం మోషే, మొలగవెల్లి రామాంజనేయులు, చిప్పగిరి మండల మాజీ అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్ కరెంటు గోవిందు, వరకుమార్, తిమ్మప్ప, వెంకటేష్, వీరాంజనేయులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నంద్యాల చెక్ పోస్ట్ లో రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ను షిఫ్ట్ చేయించండి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**కర్నూలు డిసెంబర్ 06 సూర్య న్యూస్** నంద్యాల చెక్ పోస్ట్ నుండి ఆత్మకూరు వైపు వెళ్లే రోడ్డులో ఉన్న కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ను షిఫ్ట్ చేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,



పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక నంద్యాల చెక్ పోస్ట్ లో జరిగిన రోడ్డు ప్యాచ్ వర్క్ లను మరియు %చీం% రోడ్డుకు సంబంధించిన వర్కులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి గారు పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ నంద్యాల చెక్ పోస్ట్ నుండి ఆత్మకూరు వైపు వెళ్లే రోడ్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ట్రాఫిక్ కు అడ్డంగా ఉంది దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున వెంటనే ఈ ట్రాన్స్ ఫార్మర్ ను షిఫ్ట్ చేయించాలని మున్సిపల్ కమిషనర్ ను మంత్రి ఆదేశించారు. కర్నూలు నగరంలో " మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్"కార్యక్రమంలో భాగంగా నంద్యాల చెక్ పోస్ట్ లోని రోడ్డులో ప్యాచ్ వర్కను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి,జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య. ఆర్ అండ్ బి, SE మహేశ్వర రెడ్డి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమానుల్లా**

**హొళగుంద డిసెంబర్ 06 సూర్య న్యూస్:** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి అమానుల అన్నారు. ఈ సందర్భంగా



శుక్రవారం ఆయన భారత స్వాతంత్ర సమరయోధులు భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 68 వర్ధంతి వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వెలిగిన గొప్ప సంఘసంస్కర్త, విద్యాభ్యాసంలో ఎన్నో డిగ్రీలు పొందిన వ్యక్తిగా అంబేద్కర్ సాధించిన విజయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోతులు లేని రహదారులే లక్ష్యం

**ఎమ్మెల్యే విజయ్ చంద్ర**

**పార్వతీపురం డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** పురపాలక సంఘం లో గోతులు లేని రహదారులే లక్ష్యంగా ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం పార్వతీపురం పురపాలక సంఘం 30 వార్డులో గోతులు పూడ్చి పనులను ఆయన ప్రారంభించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా సుందర పార్వతీపురం తయారు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ముందుగా ప్రజలకు గోతులు లేని రహదారులు తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కాలనీ లోని కోనేరును ఎమ్మెల్యే పరిశీలించారు. ఎంతో చరిత్ర ఉన్న ఇటువంటి కోనేరులకు మరమ్మతులు చేపట్టి వినియో గాలకు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్,మున్సిపల్ కమిషనర్,అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అర్హులకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**రాష్ట్ర మంత్రి కి వినతి పత్రం అందించిన బీజేపీ నేతలు**

**పాడేరు డిసెంబర్ 06సూర్య న్యూస్:** అర్హులైన గిరిజన ప్రజలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలనీ పాడేరు పర్యటన కు విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు



బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు తో కలిసి బీజేపీ నేతలు వినతిపత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ గత వైస్సార్సీపీ ప్రభుత్వం వివిధ కారణాల తో అనేకమంది గిరిజనుల రేషన్ కార్డులు, పెన్షన్ లు రద్దు చేశాయని వాటిని పునరద్దరించాలని, కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యం గిరిజన ప్రజలకు ఏమాత్రం సరిపోనందున ఇంత కు ముందు ఇచ్చే రూపాయికి కిలో బియ్యం మరల ప్రజలకు అందజేయాలనీ, పివిటిజీ ప్రజలకు పిఎం జన్ మన్ పథకం ధ్వారా ఇస్తున్న నిధులు 2 లక్షల 29 వేలు సరిపోవటం లేదని దానిని 5 లక్షలకు పెంచాలని, ప్రస్తుతం మండలాల్లో వున్నా గోడౌన్ లు శిదిల వస్తకు చేరుకున్నందున్న నూతన గోడౌన్ లు నిర్మించాలని కోరగా మంత్రి గారు సానుకూలంగా స్పందించారాని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు తెలిపారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు,కొట్నా పల్లి ఏంపిటిసి బాలకృష్ణ, బీజేపీ నాయకులు కొర్ర ఆనంద్, మెండ రమణ, వంతల గాసన్న, పాంగి రామయ్య, కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ షాపింగ్ ఘనంగా ప్రారంభోత్సవం

**ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**







**నంద్యాల టౌన్ డిసెంబర్ 06 సూర్య న్యూస్** నంద్యాల స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు రమణ నూతనంగా ఏర్పాటు చేసిన సిఎంఆర్ షాపింగ్ మాల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నంద్యాలలో నూతనంగా షాపింగ్ మాల్ రావడం చాలా సంతోషంగా ఉందని సిఎంఆర్ షాపింగ్ మాల్ 39వ బ్రాంచ్ ను నంద్యాలలో ఏర్పాటు చేయడం చాలా శుభసూచికమని ఈ అవకాశాన్ని నంద్యాల పట్టణ ప్రజలు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తక్కువ ధరలకు నాణ్యమైన వస్తువులు , బట్టలు ఇక్కడ లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల డిఎస్పి , డాక్టర్ విజయ్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### నవోదయ యంగ్మెన్ ఆధ్వర్యములో

## అంబేద్కర్ 68 వ వర్ధంతి




**చాగల్లు డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** చాగల్లు మండలం చాగల్లు నవోదయ యంగ్ మేన్ అసోసియేషన్ మరియు మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి జరిగినది. సందర్భంగా స్థానిక రేడియో రూం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఉన్నామాట్ల విజయ కుమారి, దళిత నాయకుడు చూ జాలెం. వెంకటరావు, చిలకపాటి. నాని, నవోదయ యూత్ సభ్యులు చిన్నం తదితరులు పాల్గొన్నారు .

### అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని

## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**గోపాలపురం డిసెంబర్ 6 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని ప్రధానోపాధ్యాయులు కాకి



పోసియ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకి పోసియ్య అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కాకి పోసియ్యమాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయ శాస్త్ర నిపుణుడు గా, ఆర్థిక వేత్తగా, సంఘ సంస్కర్తగా, తొలి కేంద్ర న్యాయ శాఖ మంత్రి గా పనిచేశారు అన్నారు. భారత దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అంబేద్కర్ అని కొనియాడారు. నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అని అన్నారు. నేటి విద్యార్థులు అందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. 1956 డిసెంబర్ 6న మరణించారని అన్నారు. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ నందు అంబేద్కర్,ఇన్స్టిట్యూట్, ను. ప్రతిష్టించి దిగువున సింబల్ ఆఫ్ నాలెడ్జ్ (విజ్ఞానానికి ప్రతీక) అని వ్రాయబడి పూజించబడిన ప్రపంచ మేధావి అన్నారు. ఈ దేశంలో అంబేద్కర్ పేరు ని స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు విద్యార్థులు చైతన్యవంతులు కావాలని సూచించారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని చదువు ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కార మార్గం అని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వరిగేటి గోవిందరాజు, ఉపాధ్యాయులు సలపల రాజశేఖర్, జగతా శ్రీనివాస్ ,సిఆర్పి కొయ్య నాగరాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్, వైడ్ అఫ్ఎక్సలెన్స్ అవార్డుశర్వాణి స్కూల్ కి

## అరుదైన గౌరవం

స్కూల్ డైరెక్టర్ రాపాక

**గోపాలపురం డిసెంబర్ 06 సూర్య న్యూస్:** హైదరాబాద్ బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శర్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ గోపాలపురం 2024-25




నేషనల్ వైడ్ "స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డును శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో, సర్వేపల్లి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకలో, స్కూల్ డైరెక్టర్ రాపాక .ఫణి కిషోర్ అందుకున్నారు. ఈ సందర్భంగా రాపాక. ఫణి కిషోర్ మాట్లాడుతూ, ఇండియా వైడ్ గా సుమారు 900 విద్యాసంస్థలు పాల్గొన్నాయని అన్నారు. క్రమశిక్షణ కృషి పట్టుదల తో విద్యారంగంలో ప్రత్యేకతను చాటుకుంటూ, విద్యార్థులకు అన్ని రంగాలలో అభివృద్ధి కల్పించడంలో శర్వాణి స్కూల్ చక్కటి పాత్ర పోషిస్తోందన్నారు. ఈ అవార్డు టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యారంగంలో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవడమే మా లక్ష్యం," అని అన్నారు. ఈ అవార్డు దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు స్ఫూర్తిగా నిలుస్తుందనీ, విద్యా ప్రాముఖ్యతను, చాటిచెప్పుతుందనీ ఫణి కిషోర్ పేర్కొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసిన

## నైరుతి రెడ్డి కత్రిమల చెన్నకేశవరెడ్డి

**పామిడి డిసెంబర్ 06 సూర్య న్యూస్** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి కూతురు నైరుతి రెడ్డి మరియు



కత్రిమల చెన్నకేశవరెడ్డి కలిశారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుంది అధైర్య పడకండి అండగా నేనున్నాను ఎందుకంటే గుంతకల్ నియోజకవర్గం అతి తక్కువ ఓట్లతో ఓడిపోయాం మీరు కార్యకర్తలకు అధైర్య పడకుండా భరోసా కల్పించండి మీకు నేనున్నానని భరోసా కల్పించారు ఏది ఏమైనా మనమందరం కలిసికట్టుగా ఉండి పార్టీ కోసం పనిచేసిన వారికి త్వరలో న్యాయం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జానకిరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎందుకింత నిర్లక్ష్యం

**ఉన్నతాధికారులు చెప్పినా పట్టించుకునే స్థాయిలో మీరు లేరు...పని చేయాలంటే ఉండండి.. లేదంటే మరో ప్రాంతానికి వెళ్లిపోండి**

**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం...చిన్న చిన్న సమస్యలు రాజీ దోరణిలో పరిష్కరించుకోండి**

**ఇవాల్టి నుంచి జరిగే రెవెన్యూ సదస్సుల్ని సద్వినియోగం చేసుకోండి : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్0 6 సూర్య న్యూస్ :** రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాల్టి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఒ?క ప్రకటన విడుదల చేశారు. గతంలో చెన్నేకొత్తపల్లి, రామగిరి, రాప్తాడు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన సమయంలో పెద్ద ఎత్తున అర్జీలు వచ్చాయన్నారు. భూసమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులకు చెప్పామని.. అయితే ఇప్పటి వరకు చాలా వరకు సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగారని.. కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి ఉండకూడదని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తే.. ఇప్పుడు కూడా అదే నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం కూడా నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలిచ్చినా మండలాల్లో అధికారులు స్పందించడం లేదన్నారు. గతంలో లాగా నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని.. వారికి పని చేయడం ఇష్టం లేకపోతే మరో ప్రాంతానికి వెళ్లిపోవచ్చన్నారు.



కానీ ప్రజల్ని ఇలా ఇబ్బంది పెడితే కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. మరోవైపు భూములు విలువ పెరిగిన నేపథ్యంలో చిన్న చిన్న వాటికే వివాదాలు ఏర్పడుతున్నాయన్నారు. గ్రామాల్లో కూడా అన్నదమ్ముల మధ్య ఏర్పడిన చిన్న సమస్యల్ని ఎక్కువ చేసుకుని.. పెద్దవిగా మార్చుకుంటున్నారని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. మరికొన్ని చోట్ల లేని సమస్యల్ని సృష్టించుకుంటున్నారన్నారు. గ్రామాల్లో కొంత రాజీ దోరణితో సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలన్నారు. ఇవాల్టి నుంచి రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. గ్రామాల వారిగా మీకు ముందస్తుగానే సమాచారం అందుతుందన్నారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం కాటిగాని కాలువ, ఆత్మకూరు మండలం బి.యాలేరు, రాప్తాడు మండలం బొమ్మేపర్తి, చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల, కనగానపల్లి మండలం మద్దలచెరువు, రామగిరి మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. ఈ సదస్సుల్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

### కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయక్ నీ సన్మానించిన

## గిరిజన అధికారి రామాంజనేయులు

**పామిడి డిసెంబర్ 06 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కో-ఆపరేట్ డైరెక్టర్ రమేష్ నాయక్ ఎన్నికైన సందర్భంగా శుక్రవారం



ఎంపీడీవో కార్యాలయం నందు అనంతపురం గిరిజన శాఖ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో రమేష్ నాయక్ ని సన్మానించారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాకే డైరెక్టర్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ నాకు పార్టీ కోసం పనిచేసినందుకుగాను గుంతకల్లు శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం జిల్లా నాయకులు ఆదేశాల మేరకు ఈ పదవి వరించింది ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది గిరిజన నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా...

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**మచిలీపట్నం డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతిని పురస్కరించుకొని కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం నందు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మచిలీపట్నం అసెంబ్లీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాల కన్నా భారత రాజ్యాంగం చాలా గొప్పదని అన్ని వర్గాలు కులాలు, మతాలు ప్రాంతాలు భాషలు సంస్కృతులు అందరికీ సమాన అవకాశాలు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చెల్లుతుందని అన్నారు కానీ నేడు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం బిజెపి ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలు భారత రాజ్యాంగాన్ని మార్చి తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని రచించుకుందాం అని కలలు కంటున్నారు. ఆరు నూరైనా నూరు ఆరైనా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం భూమి ఆకాశాలు ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ వాదులు గాంధీ వాదులు ప్రజాస్వామ్యవాదులు కాపాడుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కోక ఫణి భూషణ్ కొడమంచిలి చంద్రశేఖర్ చిలుకోటి ప్రసాద్ నల్లబోలు శామ్యూల్ గోళ్ళ సుబ్బారావు మహమ్మద్ ఆరిఫ్ మహమ్మద్ అయ్యూబ్ తదితరులు పాల్గొని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### ఆదికవి నన్నయ యూనివర్సిటీ లో

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**తూర్పుగోదావరి /రాజానగరం డిసెంబర్ 06 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. అంబేద్కర్ ఇచ్చిన బోధనలు, ఆలోచనలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి

**కొవ్వూరు/చాగల్లు డిసెంబర్ 06 సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు బలహీనవర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య



స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొవ్వూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మరియు టుమెన్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు చాగల్లు మండలంలోని చాగల్లు గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భముగా ఆ మహానీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను అని అంటూ బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతోమందికి ఆదర్శ ప్రాయుడని భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించార ని బావి తలాలకు స్ఫూర్తి దాతగా నిలిచారని దళిత జాతిని తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ పాత్ర: స్మరణీయుడని ఆయన చూపిన బాటలో చేసిన భాషతో నిరంతరంగా ముందుకు సాగాలంటూ ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని చాగల్లు మండల టిడిపి నాయకుడు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి అన్నాడు శ్రీరామ్ చౌదరి తో పాటు చాగల్లు దళిత నాయకులు పాల్గొన్నారు.

# తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోండి

**20 సంవత్సరాల సర్వీసును గుర్తించండి...గిరిజన ప్రాంత వైద్యఉద్యోగుల సంఘం, సిఐటియు**

**పాడేరు డిసెంబర్ 06సూర్య న్యూస్:** నిన్న ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డి -మెరిట్ ఉద్యోగులు అనే చాకుగా చూపి తొలగించిన 36 మంది హెల్త్ అసిస్టెంట్లను మానవతా దృక్పథం విధుల్లోకి తీసుకోవాలని 20 సంవత్సరాల సర్వీసును గుర్తించాలనీ గిరిజన ప్రాంత వైద్యారోగ్య ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శెట్టి నాగరాజు, ఉపాధ్యక్షుడు కంబిడి. లక్ష్మణరావు , సి ఐ టి యు నాయకులు ఎల్.సుందర్ రావు రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. శుక్రవారం పాడేరు సిఐటియు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఏర్పాటు చేసి వారు సంయుక్తంగా మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డి -మెరిట్ ఉద్యోగులు అనే చాకుగా చూపి తొలగించిన 36 మంది హెల్త్ అసిస్టెంట్లను మానవతా దృక్పథం విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరు తున్నామని, 2002 సంవత్సరంలో కాంట్రాక్టు బేసిక్ లో హెల్త్ అసిస్టెంట్లుగా నియమితులై సుమారు 20 సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి వైద్య ఆరోగ్య సేవలు అందించిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లను కోర్టు ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిన్న తొలగించడం వలన వారి యొక్క



కుటుంబాలు ఆర్థికంగా తీవ్రమైన శోభకు గురౌతు, విదిన పడ్డ పరిస్థితి ఏర్పడిందని,ఉద్యోగుల ఆదాయంపై ఆధారపడిన కుటుంబాలు ఉద్యోగాలు తొలగించడం వలన కుటుంబ పోషణకు దిక్కులేని పరిస్థితుల్లో రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మానవత దృక్పథంతో ఆలోచించి గత 20 సంవత్సరాలుగా వైద్య సేవలు అందించిన వారందరికీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతంలో ప్రబలే ప్రాణాంతకమైన మలేరియా, డయేరియా, టైఫాయిడ్, ఆంత్రాక్స్, కరోన వంటి వ్యాధులను ఎదుర్కోవడంలో ఎంతో ధైర్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించారని, గిరిజన ప్రాంతంలో మలేరియా నివారణకు ఎంతో కృషి చేశారని అటువంటివారిని మధ్యంతరంగా తొలగించడం చాలా బాధాకరమని, ఒకేసారి పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించడం మూలంగా గిరిజన ప్రాంతంలో మలేరియా, డయేరియా, టైఫాయిడ్, లాంటి ప్రాణాంతక వ్యాధులు నివారణకు తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉందని, వారి సేవలు గిరిజన ప్రాంతంలో ఎంతో అవసరం కావున అధికారులు మరో మారు ఆలోచన చేయాలని వారు కోరారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఘనంగా భారత రత్న డాక్టర్
## బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

**కర్నూలు డిసెంబర్ 06సూర్య న్యూస్** భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి విద్యార్థి సంఘాల నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, కె వెంకటేష్, పి రాజీవ్ కుమార్, కటికె గౌతమ్, దత్తు యాదవ్, శ్రీకాంత్, ఎస్ విజయ్ ఘన నివాళి అర్పించారు. స్థానిక కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి విద్యార్థి నాయకులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడని, భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని, భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారని అన్నారు. భారతీయులు తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడని, ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా అందరం ముందుకు సాగాలన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



### ఈఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వితంతువులకు
## నిత్యావసర సరుకుల పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 06 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం గ్రామంలోని మహిమ వర్షిప్ చర్చ్ ఆవరణంలో చిన్నారులకు మరియు వితంతువులకు నిత్యవసరకులు పంపిణీ చేయడం జరిగింది . పాస్టర్ జాషువా డానియల్ సండే స్కూల్ చిన్న పిల్లలకు , వితంతువులకు, నిత్యావసర సరుకుల ఇవ్వాలని ఈఎంసీ ఫౌండేషన్ వారికి తెలుపగా వారి కోరిక మేరకు వెంటనే ఫౌండేషన్ వారు స్పందించి కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ ఆద్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, చిన్న వయసు నుంచి విద్యార్థులు క్రమశిక్షణ గా చదువుకోవాలని,ముందు రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



### రావులపాలెం బెతస్థా ప్రార్ధనా మందిరంలో జరిగిన
## క్రిస్మస్ వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం డిశంబర్ 06సూర్య న్యూస్ :** రావులపాలెంలోని బెతెస్థా ప్రార్థనా మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ క్రీస్తు జీవితం శాంతికి,సమాధానానికి ప్రతీకగా నిలిచిందని చెప్పి క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రైస్తవ సోదర సోదరీమణులంతా గొప్ప వేడుకగా జరుపుకునే క్రిస్మస్ పండగ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని సత్యానందరావు అన్నారు.అనంతరం క్రిస్మస్ కేకును సత్యానందరావు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామయ్య, కాస సాగర్,జక్కంపూడి వెంకటస్వామి,సాధనల శ్రీనివాస్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విడవలూరులో సమగ్ర సర్వే

**విడవలూరు డిసెంబర్ 06 సూర్య న్యూస్** విడవలూరు మండలంలోని సుమారు 100 గిరిజన కుటుంబాల కు సమగ్ర సర్వే నిర్వహించుటకు పైలెట్ ప్రాజెక్టు కింద శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు పైలట్ ప్రాజెక్టు కింద ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా మరియు తదుపరి వెంటనే సర్వే నిర్వహించి యాప్ నందు సంక్షిప్తమైన సర్వే నివేదిక కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కిరణ్, ఐటీడీఏ పి ఐ ఓ సుధాకర్, ఏపీఐఓ లు మస్తాన్, ప్రశాంత్, పంచాయతీ సెక్రెటరీ యస్థాన్ భాష, హరి ప్రసాదు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ,మహిళా పోలీసులు పాల్గొన్నారు.






## 15న మాలల చలో గుంటూరు మహాగర్జన సభకు సమాయత్త పిలుపు

**డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు.**

**ఆత్రేయపురం డిశంబర్ 06సూర్య న్యూస్ :** 68వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఆందోళనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మాలల భారీ బహిరంగా సభలో పాల్గొనలని జిల్లా మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు సంఘీభావంగా ఈతకోటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తరువాత చిక్కాల సత్యప్రసాద్, కోణాల అంబేద్కర్, జక్కల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేసంలో . ఈనెల 15వ తారీఖున జరుపతలపెట్టిన మాలల సింహగర్జన కు ప్రతీ గ్రామం నుండి మాల యువత, పెద్దలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి

**కాకినాడ బ్యూరో/డిసెంబర్ 06:-సూర్య న్యూస్** అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేసే వారే నిజమైన అంబేద్కర్ ఇష్టులు అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ పని చేయాలి.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి కాకినాడ సిఐటియు కార్యాలయం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తొలుత అంబేద్కర్ చిత్రపటానికి సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు జి బేబీ రాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషు బాబ్జి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర మల్ల పద్మ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి ప్రపంచంలోనే లికిత పూర్వకంగా ఉన్న అతిపెద్ద రాజ్యాంగం రచించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అంటరానితనంతో పాటు అసమానతలు తొలగిపోవాలని సమ సమాజం కావాలని భూమి మొత్తం పేద ప్రజల చేతుల్లో ఉండాలని కోరుకున్నారని



అన్నారు. దేశంలో సగ భాగంగా ఉన్న మహిళల హక్కుల కోసం అలుపులేని పోరాటం చేశారని ఈ దేశంలో ఉన్న ప్రతి మహిళ అంబేద్కర్ ని ఎన్నడూ మర్చిపోకూడదని తెలియజేశారు. దేశానికి ప్రధానమంత్రిగా ఉన్న మోడీ అయినా దేశ ప్రథమ పౌరురాలుగా ఉన్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అయినా భారత రాజ్యాంగం వల్లనే ఆ పదవులు చేపట్టగలిగారని తెలియచేశారు. నేడు దేశంలో భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగాను లౌకిక వాదానికి ముప్పు వచ్చే విధంగాను పాలకులు వ్యవహార శైలి ఉందని దీనిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని కోరారు. అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆ విధంగా అంబేద్కర్ ఆశయా సాధనకు పని చేసిన వారే నిజమైన అంబేద్కర్ ఇష్టులని అన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ కోరుకున్న సమ సమాజ స్థాపనకు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు పనిచేయాలని అదే ఆయనకిచ్చి ఘనమైన నివ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచెపు సత్తిరాజు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి, సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, కాకినాడ జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి అనపర్తి ఏడుకొండలు, సిఐటియు ఆఫీస్ కార్యదర్శి రాణి, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక శస్త్ర చికిత్స అంశాలపై...
## ఆరోగ్య నిపుణులకు శిక్షణ

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 06 సూర్య న్యూస్** ప్రాథమిక శస్త్ర చికిత్స అంశాల పై ఆరోగ్య నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు అధునాతన వసతులతో కూడిన ప్రత్యేక బస్సు శుక్రవారం






రంగరాయ వైద్య కళాశాల కు వచ్చింది. రంగరాయ వైద్య కళాశాల గవర్నమెంట్ ఆసుపత్రి లో వైద్య విద్యను బోధిస్తున్న సిబ్బంది పర్యవేక్షణలో, పీజీలు,వైద్య విద్యార్థులకు ఈ బస్సులో శిక్షణ ఇవ్వనున్నారు.ఈ బస్సులో రకరకాల కుట్లకు సంబందించిన శిక్షణ, లేపరోస్కోపిక్ ఆపరేషన్ లకు సంబంధించిన శిక్షణ మరియు పేగుల ఆపరేషన్ లో ఉపయోగించే స్టాప్లర్ లు అనే ప్రత్యేక పరికరాలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఆసుపత్రి పర్యవేక్షణ వైద్యాధికారి ఆసుపత్రి సూపరిండెంట్ డా.లావణ్య కుమారి, మరియు కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. శశి ఆరంభించారు. ఈ 6 ,7 వ తేది లలో బస్సు రంగరాయ వైద్య కళాశాల ఆవరణలో ఉండనున్నదని సాధారణ లాపరోస్కోపిక్, గైనకాలజి, యురాలాజీ, పెడియాట్రిక్స్ శస్త్ర చికిత్స,ఈ అవకాశాన్ని వైద్య విద్యార్థులు పిజిలు,జూనియర్ వైద్యుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో శస్త్ర చికిత్స విభాగాధిపతి డా.ఎన్ . శ్రీనివాస రావు, శస్త్ర చికిత్స విభాగానికి చెందిన శస్త్రచికిత్స నిపుణులు, ప్రొఫెసర్లు డా. నరేష్ కుమార్,డా.ఎం.శైలజ రాణి,డా. మైథిలి డా.కె.శైలజ ,డా. రజిని,క్యాన్సర్ విభాగాధిపతి డా .సమంత్ మరియు పీజీ వైద్యులు,అధికారులు పాల్గొన్నారు.

### డా బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వారికి
## ఘన నివాళులు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్06 సూర్య న్యూస్** జగ్గయ్యపేటనియోజకవర్గం BSP అధ్యక్షులు కె.వి .రత్నం అధ్యక్షతన డా??బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి జగ్గయ్యపేట పట్టణం లో





సాయిబాబా గుడి దగ్గర ఎదురుగా ఉన్న డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ముఖ్యఅతిథిగా బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి కొదమల ప్రభుదాసు పాల్గొన్నారు ఈ సందర్భంగా కొదమల ప్రభుదాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు సమసమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రధాతని అంబేద్కర్ వారి వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడుకి ఇవే మా ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కె.వి.రత్నం మరియు మహిళా అధ్యక్షురాలు హెప్సిబా యూత్ లీడర్ రాహుల్, మండల అధ్యక్షులు కే రాజశేఖర్ మొదలైన వారు కార్యకర్తలు పాల్గొన్నారు.



### డా.బీఆర్.అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన
## జిల్లా కలెక్టర్ షణ్మోహన్


**కాకినాడ బ్యూరో డిసెంబర్ 06 సూర్యన్యూస్** భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన డా.బీఆర్.అంబేద్కర్ అరుదైన వ్యక్తి అని ఆయన దేశానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం డా. బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రచన దగ్గర నుంచి ఏదో ఒక రూపంలో అంబేద్కర్ సేవలు నిత్యం మనకు గుర్తుకు వస్తునే ఉంటాయన్నారు. భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన డా.బీఆర్.అంబేద్కర్ అరుదైన వ్యక్తి అని జిల్లా కలెక్టర్ కొనియాడారు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా ఆయన దేశానికి చేసిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అణగారిన, బడుగు బలహీన వర్గాల ఉన్నతికి ఆయన అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సీపీవో పీ త్రినాథ్, ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జీ. శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఎం. లిల్లీ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి శ్రీనివాస కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జు, వివిధ దళిత ప్రజా ఉద్యమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మహేష్ యాదవ్

**వేములపల్లి డిసెంబర్ 06సూర్య న్యూస్** మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా చల్లా మహేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇటీవల వెలువడిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో ఆయన గెలుపొందారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ... తన విజయానికి తోడ్పడిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, వేములపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు వెనుక నాయకుల సహకారం కార్యకర్తల త్యాగాలను కొనియాడారు. యువత సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. పలువురు మహేష్ యాదవ్ కు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.




## వినూత్న రీతిలో వివాహ శత సేవా

**ఆత్రేయపురం డిశంబర్ 06 సూర్య న్యూస్ :** వినూత్న రీతిలో వివాహ శత సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ర్యాలికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు శ్యామ్ జాదూగర్ తనయుడు భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన యువజన వార్డు గ్రహీత లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్, సీతల వివాహము మార్చ్ 12న సందర్భంగా 50 మంది పేదలకు వస్త్ర దానం చేశారు. వివాహ శత సేవా వేడుకలను డాక్టర్ సీత తల్లిదండ్రులు ఉప్పుగంటి శ్రీధర్, కుమార్ లక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ జాదూగర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి వివిధ ప్రాంతాలలో అన్నదానం, వస్త్ర దానం, విద్యాదానం వంటి వంద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



### ఏడాది సంక్రాంతి సంబరాలు అంగరంగ...
# వైభవంగా జరగాలి- ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం డిసెంబర్06సూర్య న్యూస్:** మండలంలోని వేళ్ళచింతలగూడెం గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా ప్రతి ఏటా జరుగుతున్న గ్రామస్థాయిసంక్రాంతి సంబరాలు ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరగాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గ్రామంలో గోదాదేవి రంగనాథుల కల్యాణాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ ,క్రికెట్ వంటి పోటీలు నిర్వహిస్తూ ఉంటారు. శ్రీ కోదండ రామాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలో రాత్రి సమయాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. గురువారం క్రికెట్ క్రీడా మైదానం విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే వెంకటరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలోని ఇటువంటి ఉత్సవాలు పోటీలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. ఈ ఉత్సవాలను పోటీలను జిల్లా రాష్ట్రస్థాయి జాతీయ స్థాయికి తీసుకువెళ్లాలని అన్నారు. అందుకు తన వంతు సహాయ సహకారాలన్నీ గ్రామస్తులకు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ ఏడాది రెట్టించిన ఉత్సాహంతో అందరూ పనిచేస్తూ ఉత్సవాలను దిగ్విజయంగా జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొర్రపాటి రాము, పిన్నమనేని చిన్నబాబు, ఇల్లూరి రాంబాబు, దుగ్గిరాల శ్రీనివాసరావు, జగదీష్, టిడిపి నాయకులు జ్యేష్ట శ్రీధర్, జ్యేష్ట శ్రీనివాస్ రావు, మద్దిపాటి రమేష్, వాసు తదితరులు ఉన్నారు.



సూర్య

శనివారం 07 డిసెంబర్, 2024

# అంబేద్కర్ అందరివాడు

- దళిత సంఘాల నాయకులు



**హొలగుంద డిసెంబర్ 06 సూర్య న్యూస్:** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి భారతదేశానికి రాజ్యాంగాన్ని బహూకరించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన 68వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాల నాయకులు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు చిన్నహోట శేషగిరి, చిదానంద ,దళిత సమాఖ్య నాయకులు నల్ల మల్లేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నారావు, హనుమంతు, మంగయ్య, అరుణ్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ సమానంగా ఉండాలని 14వ ఆర్టికల్ రాజ్యాంగంలో కమిటీ ముందు వివరించే రాజ్యాంగంలో పొందుపరిచి, రాయి కొట్టేవాడికైనా రాష్ట్రపతి కైనా ఒకే ఓటు ఒకే విలువ అంటూ అన్ని రంగాలలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అందరికీ సమాన అవకాశాలు సమాన ప్రాతినిధ్యం సమాన భాగస్వామ్యం ఉండేలా రాజ్యాంగాన్ని పొందుపరిచిన రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే ముఖ్యంగా యువత అంబేద్కర్ ఆశయంతో సమాజంలో సత్ప్రవర్తనతో రాజ్యాంగం చెప్పిన సూత్రాలను పాటించాలని అదే ప్రజాస్వామ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, దళిత సమాఖ్య, ఎమ్మార్పీఎస్ తదితర ప్రజా సంఘాల నేతలు యువత, మల్లి, శేఖర్, బసప్ప, సవారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కప్పట్రాళ్ల కు ఐజి రవికృష్ణ రాక



**దేవనకొండ డిసెంబర్ 06 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామానికి ఐజి ఆర్కే రవి కృష్ణ వస్తున్నట్లు గ్రామస్తుడు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐజి రవికిష్ణ కప్పట్రాళ్ల ను దత్తకు తీసుకొని ఎంతో అభివృద్ధి బాటలు నడిపారని అంతేకాకుండా ఫ్యాక్షను భూస్థాపితం చేసి మన్నెల పొందారని పేర్కొన్నారు. మా గ్రామంలో నేడు పండుగ వాతావరణం నెలకొందని అన్నారు.

# తిమ్మాపురం లో గ్రామ రెవెన్యూ సదస్సు

**భూ రీ సర్వే కార్యక్రమం ద్వారా లోటు పాట్లు సరిచేసుకునే అవకాశం..తహశీల్దార్ వై నాగరాజు**

**దుత్తలూరు డిసెంబర్ 06సూర్య న్యూస్** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో ఆదేశాలు మేరకు దుత్తలూరు మండల



తహశీల్దార్ వై నాగరాజు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ,గ్రామ సభలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారని , అలాగే భూములకు సంబంధించి పెద్ద ఎత్తున అర్జీలు వచ్చాయని అన్నారు.ఈ మేరకు గ్రామ సభలో వచ్చిన ప్రతి అర్జీలు పరిశీలించి పరిష్కరిస్తానని అన్నారు.అలాగే 7వ తేదీ రేపు తెడ్డుపాడు గ్రామ సచివాలయంలో గ్రామ రెవెన్యూ సదస్సు ఉంటుందని తెలిపారు.

## సామాజిక సేవలో

# బిజెపి బి విజయరావు

**అమ్ము ఫౌండేషన్ ప్రారంభం.**

**శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటి కి శ్రీవారి ప్రతిమ బహుకరణ.**

**ఒంగోలు :** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి విజయరావు తమ నేతృత్వంలో అమ్ము ఫౌండేషన్ స్థాపించి సామాజిక సేవా రంగంలోకి అడుగు పెట్టారు. శుక్రవారం ప్రారంభించిన తమ సంస్థ అమ్ము ఫౌండేషన్ ద్వారా ఒంగోలు నగరంలో శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ వారు నిర్వ హిస్తున్న అత్యంత భక్తియుత కార్యక్రమం శ్రవణా నక్షత్ర శ్రీగిరి గిరి ప్రదక్షిణ కు పది హేను వేలరూపాయల విలువైన శ్రీవారి ప్రతిమను బహుకరించారు. ఈ సందర్భంగా విజయ రావు మాట్లాడుతూ అరుణాచ లం, విజయవాడ, సింహాచలం, అన్నవరం, కోటప్ప కొండ తదితర పుణ్యక్షేత్రాల్లో నిర్వహి స్తున్నటువంటి గిరిప్రదక్షిణ వలె ఒంగోలు నగరంలో శ్రీగిరి పై కొలువైయున్న శ్రీనివాసుని దర్శనార్థం శ్రీగిరి గిరి ప్రదక్షణను ఏర్పాటు చేసి హిందూ బంధువులలో భక్తి బీజాలు నాటిన శ్రీగిరి గిరి ప్రదక్షణ కమిటి వారికి స్వామి వారి ప్రతిమను ఇవ్వాలనుకోవడం జరిగిందని, ఈ శుక్రవారం అమ్ము ఫౌండేషన్ ప్రారంభించి తొలి కార్యక్రమంగా కమిటీ వారికి శ్రీవారి ప్రతిమను అందించడం జరిగిందని తెలిపారు. అటు రాజకీయంగా ఇటు ఆధ్యాత్మికపరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భారతీయ జనతాపార్టి జిల్లా నాయకురాలు బి. విజయరావు అందించిన శ్రీవారి ప్రతిమను మాచే ప్రతి మాసం శ్రవణా నక్షత్రం రోజున నిర్వహించే శ్రీగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో శోభాయమానంగా అలంకరించి గిరి ప్రదక్షిణం చేయడం జరుగుతుందని కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం, సభ్యులు నేరెళ్ల శ్రీనివాసరావు, ధనిశెట్టి రామునాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ఇంఛార్జ్ తీగల సత్యవతి, మద్దు అరవింద లక్ష్మీ, జిల్లెళ్లమూడి వేంకటేశ్వర్లు, సుంకు రఘు, నాగరాజు, సాధు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ లో అంబేద్కర్ 68వ వర్ధంతి

**ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ నగర్ వాసులు**

**ముఖ్య అతిథులుగా ఎస్సై మాలోత్ రమాదేవి - మాజీ జీఎం ఆనందరావు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 06 సూర్య న్యూస్** అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు అంబేద్కర్ నగర్ లో ఉన్న విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ నగర్ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు " ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి ,సింగరేణి మాజీ జీఎం ఆనంద్ రావు హాజరయ్యారు" ఈ కార్యక్రమం ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది" హాజరైన అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ "భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడిత ప్రజల కోసం ఎంతో త్యాగం చేశారని ,అనేక హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచి అందరికీ సమాన న్యాయం చేశారని ,అందరం వారి అడుగుజాడల్లో నడవాలని, మేము ఈరోజు ఉద్యోగాలలో కొనసాగుతున్నమంటే రాజ్యాంగఫల మేనని అన్నారు" వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ "అంబేద్కర్ తన అపారమేదస్సుతో ఓటు హక్కు కల్పించారని" దానివలన ఎవరైనా సరే వార్డు మెంబర్ నుండి పై స్థాయి ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు అంటే ఆయన చలవేనని ఆయన మన మనందరి అభ్యున్నతి కోసం తన



కుటుంబాన్ని త్యాగం చేశారని "నేటికీ దళితులపై పేదవర్గాలపై ఆధిపత్యదారుల దాడులు జరుగుతూనే ఉన్నాయని" వాటి నిర్మూలన కోసం సమాజమంతా కలిసి పోరాడాలని అన్నారు" ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత రావు, సిపిఐ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు బొడ్డు కేశవరావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతలపూడి రాజశేఖర్, కత్తి వెంకన్న ,గుండేటి వెంకట రాములు, కనుకుంట్ల నిర్మల, సిరిగిరి మురళి ,అంబేద్కర్ వాదులు మంద రాజు ,తడికమల్ల దిలీప్ , మీరాభి, కేసు పాక వెంకటేశ్వర్లు, మురిపిటి రాములు ,వేల్పుల రాజు, మంద చంటి, కొంద్రు వెంకటేశ్వర్లు ,గుండేటి రాములు, దంసలపూడి గాంధీ ,ఈట సాయి కుమార్, కత్తి కృష్ణ, బిక్కులాల్, చిమట నాగేశ్వరరావు ,శ్రీకాంత్, కాకటి బాబు, చర్ల నవీన్ ,తోకల వెంకటేశ్వర్లు ,కత్తి సూర్యనారాయణ, కత్తి వెంకట్, శీల పోగు సురేష్, కాకటి తిరుపతయ్య, వేల్పుల సంతోష్ ,గుండేటి దుర్గ, రమేష్ వజ్జా జాను ,కత్తి నరసింహారావు, కుక్క ముడి ప్రసాద్, కృష్ణవేణి ,వెంకటమ్మ, షకీలా, పుల్లమ్మ, ఉమా, మెర్సి, రాధా, దుర్గా, రేణుక సంతోషం అరుణ భవాని నందిని, హన్సిక, జగదీష్ ,గోపి, పాల్గొన్నారు.



## తెలుగుదేశం కార్యాలయంలో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**ఘన నివాళులర్పించిన టీడీపీ నాయకులు**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 06 సూర్య న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశ ఔన్నత్యం సుస్థిర పాలన కోసం రాజ్యాంగ నిర్మాతగా ఆయన శ్రమించిన తీరు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. విజయవాడలో రూరల్ మండలంలోని గొల్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో (మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కార్యాలయం) దివంగత నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ నినదించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా జాతి కోసం జాతీయత కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని, అలుపెరగని పోరాటంతో స్థిరమైన సంకల్పంతో మన దేశానికి దిశ నిర్దేశం చేసిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని పేర్కొన్నారు. ఆ దార్శనికుడి స్ఫూర్తితో రాష్ట్రంలో దళిత గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతికేలా వారి సామాజిక ఆర్థిక విద్యా వికాసానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆ మహనీయుడి ఆశయసాధనలో ముందడుగు వేయడమే మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నర్రా వాసు, నూతులపాటి నారద, ధారవత్ శ్రీను నాయక్ వీరయ్య క్రాంతి రాజు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బొందిమడుగుల గ్రామంలో

# రెవెన్యూ సదస్సు

**సదస్సులో పాల్గొన్న అధికారులు,ప్రజా ప్రతినిధులు**

**తుగ్గలి డిసెంబర్06 సూర్య న్యూస్** మండల పరిధిలోని బొంది మడుగుల గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల తహశీల్దార్ రమాదేవి, సచివాలయం సిబ్బంది, గ్రామ సర్పంచ్ యన్.చౌడప్ప,సర్పంచ్ సలహా దారులు ఎస్.ప్రతాప్ యాదవ్ ఆద్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా బొంది మడుగుల గ్రామ సర్పంచ్ సలహా దారులు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర ప్రజల కొరకు భూ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మండల రెవెన్యూ అధికారుల సమక్షంలో గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ప్రజలకు సంబంధించిన భూమి సమస్యలను ఆన్లైన్ లో పరిష్కరించుకునే అవకాశం గ్రామాలలో ఏర్పాటు చేయడం సంతోషకరమని,అదే విధంగా గ్రామంలోని 238 సర్వే నంబర్ ఉన్న హిందూ స్మశాన వాటికలో కొలతలు వేయించి హిందూ స్మశాన వాటికను హిందువులకే శాశ్వతంగా చెందే విధంగా ఎమ్మార్వో మరియు మండల రెవెన్యూ అధికారులు చేయాలని గ్రామ సర్పంచ్ సలహా దారులు ప్రతాప్ యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరయ్య,మండల తహశీల్దార్ రమాదేవి,డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు,ప్యాపిలి రిజిస్ట్రార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రామచంద్ర ప్రసాద్,మండల సర్వేయర్ సుధాకర్,వీఆర్వోలు వెంకట రాముడు,రహిమాన్,గోపాల కృష్ణ,నాగరాజు, నునుసు రాళ్ళ,నల్లగుండ్ల గ్రామాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం, సమానత్వం మానవ హక్కుల కై పోరాటం చేసిన

# మహనీయుడు అంబేద్కర్

**పులివెందుల డిసెంబర్ 06 సూర్య న్యూస్** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా, ఆయన జీవితాన్ని, సంస్కరణలను మరియు దేశం కోసం చేసిన విశేష సేవలను స్మరించుకుంటూ జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల, ఇస్లాం పురం పులివెందుల నందు ఎర్పాటు వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి, డాక్టర్ అంబేద్కర్ గారు భారత దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం మరియు మానవ హక్కుల కై చేసిన పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని బండి సుధాకర్ రెడ్డి కొనియాడారు. ఆయన ఆశయాలను మనమంతా నేరవేర్చాలని, సమాజంలో ఉన్న వివక్షతకు అడ్డుకట్ట వేసేలా, విద్య, ఆర్థిక సంస్కరణలు, రాజకీయ సమానత్వం వంటి అనేక రంగాలలో ఆయన చేసిన విప్లవాత్మక మార్పులు దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రేరణ ఇవ్వగా, వారి ఆలోచనలు నేటి సమాజంలో కూడా ప్రభావితం చేస్తున్నాయి.డాక్టర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన సమయానికి అనేక కష్టాలు ఎదుర్కొన్నా, ఆయన మనోభావాలు, న్యాయం పట్ల ఉన్న విశ్వాసంతో మందుకు సాగారు. ఆయన చేసిన న్యాయ, సామాజిక, ఆర్థిక సంస్కరణలు ఇంకా భారతీయ సమాజంలో ప్రతిఫలిస్తున్నాయి. సమాజం లో సమానత్వాన్ని, భక్తిని, గౌరవాన్ని వ్యాప్తి చేసేందుకు మనందరికీ ఈ రోజు మరింతగా ఆయన యొక్క దారిలో ముందడుగు వేయాలని మనస్ఫూర్తిగా మనం ప్రతిజ్ఞ చేయాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సనావుల్లా, అబ్దుల్ లతీఫ్, యూనస్,ఇక్బాల్, నరసింహారావు మరియు విద్యాఇ పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**సర్పంచ్ దాసరి గోవిందరాజులు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నెట్టికంటయ్య**






**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 06 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా,ఆలూరు నియోజక వర్గం, చిప్పగిరి మండలంలో బడుగు బలహీన బహుజన వర్గాలకు ఆశాజ్యోతి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతికి పలువురు నాయకులు నివ్వాళ్ళు అర్పించారు.చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నెట్టికంటయ్య ఆధ్వర్యంలో ఆర్డిటి భవనంలో, నెమకల్లు గ్రామంలో నెట్టికల్లు ఆధ్వర్యంలో గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఆయన చిత్రం పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో కుల వివక్షత, ప్రాంతీయ పీడిత ప్రజల కోసం పిడికిలి బిగించిన వ్యక్తి అని అన్నారు.ఆయన చేసిన కృషి వల్లే ఇప్పుడు గ్రామాల్లో అందరూ తలెత్తుకుని తిరుగుతున్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన సమానన్యాయం మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం అంటే అది అంబేద్కర్ చేసిన త్యాగం అని గుర్తు చేశారు.ఆయన చూపిన దారిలోనే మనందరం నడవాలనికోరుకుంటున్నామన్నారు.ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ కాలనీ సభ్యులు,ఎంపీటీసీ సుంకన్న, వీరేష్, వెల్డింగ్ లక్ష్మన్న, ఎల్ఐసి రామాంజనేయ, సుంకన్న, చిన్న ఈరన్న పాల్గొన్నారు.

# విన్యా సదస్సులతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం

**- స్పెషల్ ఆఫీసర్ (డిపిఓ) విజయభాస్కర్**

**హొళగుంద డిసెంబర్ 06 సూర్య న్యూస్:** రెవెన్యూ సదస్సులతో వివిధ గ్రామాలలో ఏర్పడిన భూ సమస్యలకు సత్వర పరిష్కారం అందుతుందని స్పెషల్ అధికారి డిపిఓ విజయభాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని చిన్నహ్యేట గ్రామంలో సర్పంచ్ ఎహసాన్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును ఆయన ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో డిప్యూటీ తహసిల్దారు నిజాముద్దీన్, ఎండోమెంట్ అధికారి నరేంద్ర, ఈఓపిఆర్డి చక్రవర్తి పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ ఫారెస్ట్ ఆఫీసర్ విమల్ కుమార్ వీఆర్వో ప్రహల్లాద తదితర సచివాలయంలోని ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిపిఓ విజయభాస్కర్ మాట్లాడుతూ రెవిన్యూ విభాగంలో రీ సర్వేలకు సంబంధించి కొలతలలో తేడాలు ఉన్న వాటిని, మరియు పట్టా పాస్ బుక్కు తదితర వాటిలో మార్పులు చేర్పులకు సంబంధించి అర్జీలను అధికారులు వెంటనే పరిష్కరిస్తారని ప్రజలకు, రైతులకు



సూచించారు. అలాగే ముటేషన్ ఆన్లైన్ ,1 బి అడంగల్ నందు ఉన్న సమస్యలకు సైతం పరిష్కారం చేయబడుతుందని సూచించారు. అంతేకాకుండా వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను సైతం రెవిన్యూ సదస్సులో పరిష్కరించుకోవచ్చునని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.